ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★

Regd.A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్ 98 అం: వరకు కాలం అం: 18	4-00
కంట్రాక్టు 100 అం: 12 వెలలకు ,,	3-00
కంపెనీలు టెండర్లు కోర్టు నోటీసులు ,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,,	4-00

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానికంగా	పోస్టుద్వారా	విమానం ద్వారా
సంవత్సరానికి	రు.28-00	28-00	35-20
అర్ధ సంవత్సరానికి	రు.12-00	15-00	18-60
మూడు నెలలకు	రు. 6-25	8-00	9-80

సంపుటి 4 : సంచిక 133 * సికిందరాబాద్ 15-2-1964 శనివారం * 6 పేజీలు : 7 నయా పైసలు

బ్రిటన్ చర్య సమితి చార్టర్‌కు, త్రైపాక్షిక ఒప్పందానికి విరుద్ధం

దేశంలో కాశ్మీర్ విలీనీకరణను ప్రశ్నించడానికి వీలు లేదని లోక్ సభలో కృష్ణమేనన్ ఉద్ఘాటన

ప్రజాభిప్రాయ సేకరణ గురించిన వాగ్దానాన్ని ఇండియా ఏనాడో అమలు పరచినదని ప్రకటన

రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభ చర్చకు 18న శాస్త్రి సమాధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పిటిఐ)

ఉపరాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలో చర్చకు ఫిబ్రవరి 18వ తేదీన పార్టుఫోలియోలేని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమాధానమిస్తారు.

లోక్‌సభలో చర్చకు ఫిబ్రవరి 19వ తేదీన హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమాధానమిస్తారు.

శ్రీ నెహ్రూతో శ్రీ సి.వి. నరసింహన్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పిటిఐ)

బహుళార్థసాధక సమితి ప్రధాన కార్యదర్శి ప్రధాన సహాయాధికారి శ్రీ సి. వి. నరసింహన్ నేడిక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని సమితి ప్రధాన కార్యదర్శి ఉత్తరాంట పనిచేసే కుటుంబాలకు అయినకు తెలియ చేశారు. ప్రధాని నెహ్రూ రేపు ఉదయం న్యూయార్క్‌కు వెళ్లుతున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ, గనుల శాఖల మంత్రులు శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి సి. సుబ్రహ్మణ్యం విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. శె దేశాయ్ అదే శాఖకు చెందిన సీనియర్ అధికారులను కూడా కలుసుకొన్నారాయన.

పి.సి.సి. సమావేశం వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (ఎ.ఎన్.ఎస్)

కాంగ్రెస్ సంస్థా గత ఎన్నికలు పెద్దూలు వాయిదావేయడం కారణం గాందీభవన్‌లో ఈనెల 26వ జరుగవలసిన ఎ.ఐ.సి.సి సమావేశం వాయిదాపడింది.

సంపూర్ణ ఏకీకరణలో ఆలస్యం చేస్తున్నందుకు కేంద్ర ప్రభుత్వంపై కామత్ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (యు.ఎన్ ఐ)

భారతదేశంలో కాశ్మీర్ విలీనీకరణను భద్రతా మండలిలో సవాలుచేసి బ్రిటన్ తెంపరితనం ప్రదర్శించినదని శ్రీ వి. కె. కృష్ణమేనన్ నేడు విమర్శించారు.

ఉపరాష్ట్రపతి ప్రసంగంపై నేటి రెండవరోజున లోక్‌సభలో చర్చ జరిగిన సందర్భంలో ఆయన పై విధంగా విమర్శించారు.

అధికారాలను అదికి శివిన సందర్భంలో భారత, పాకిస్తాన్‌లతో కుదుర్చుకున్న "త్రైపాక్షిక ఒప్పందాన్ని" ఈ విధంగా కాశ్మీర్ విలీనీకరణను సవాలు చేయడం ద్వారా బ్రిటన్ ఉల్లంఘించి పక్షపాతగలదని శ్రీ మేనన్ విమర్శించారు.

భారత దేశంలో కాశ్మీర్ విలీనీకరణ విషయాన్ని ప్రస్తావించడం ద్వారా ఐక్యరాజ్యసమితి చార్టరును కూడా బ్రిటన్ ఉల్లంఘించినదని ఆయన విమర్శించారు.

దండి గుమ్మంగుంజామల్లి ఈ దేశ లో ప్రవేశించడానికి చేస్తున్నయత్న మేజరని మాయక్ శాలవ్యవహారంలో ఒకప్పుడు ఇలాగే ప్రయత్నించినదని, అయితే అపాడు దురాక్రమణశాలాన్ని పూర్తిగా బ్రిటన్, ఫ్రాన్స్‌లకే వదలివేయడంవల్ల ఈజిప్టు నుండివారు నిష్క్రమించవలసి వచ్చినదని శ్రీమేనన్ అన్నారు

సోషలిస్ట్ సమాజావవలాలకు అనుగుణ గా వంపిలి పద్ధతిని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు గైకొనాలని శ్రీ కె ఎల్ శాస్త్రి(శాం) నేడు లోక్‌సభలో విజ్ఞప్తిచేశారు

దేశంలో ఆవినితిని నిర్మూలించడానికి కేంద్ర విజిలెన్స్ కమిషన్ నుపర్చాటు చేయడంపట్ల ఆయన హర్షం ప్రకటించారు

అధికోత్పత్తి సాధనకై నీలియువంతలో రైతులు సకల సౌకర్యాలు సమకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

పదవీకి సత్వరమే సంపూర్ణంగా స్వస్థత చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని, అయితే గురుతరమైన బాధ్యతలనుండి వైదొలగి, స్వేచ్ఛగా కొత్త నాయకుని ఎన్నుకోవలసినదిగా (శ్రీ నెహ్రూ) తమ పార్టీని ఆదేశించవలసిన సమయమిదేనని శ్రీ హెచ్. వి. కామత్ (పి. యస్. పి) అన్నారు. ఆయనకూ, ఆయనపార్టీకి ఇది ఆమోదయోగ్యంకాని పక్షంలో ఉన్న ప్రధానిని నియమించాలని, ప్రధాని తన బాధ్యతలను నిర్వర్తించ జాలకపక్షంలో ఆయన విధులను ఉప ప్రధానిని నిర్వర్తించే అవకాశ లభిస్తుందని ఆయన అన్నారు

(శ్రీ నెహ్రూతరవాత నాయకుడు ఎవరా అనే విషయంపై అధికార పక్షంలో అనుచితమైన ఘర్షణ జరగకుండా నివారించడానికి కూడా దీనివల్ల వీలుకలుగుతుందని ఆయన అన్నారు

పరిస్థితి ఇటీవల అవ్యవస్థలై వస్తుడు అధికార పక్షంలో ఘర్షణజరిగినట్టు దోషతకమైనదని కూడా ఆయన అన్నారు.

పాలక వ్యవస్థలో వ్యాపించిన లోపాలను తొలగించడానికి చర్యలు గైకొనవలసిన తరుణం ఇదేనని ఆయన అన్నారు

భారత దేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం కేవలం ఒక వ్యక్తి ఇష్టాయిష్టాలను బట్టి రూపొందించినదని శ్రీ కామత్ విమర్శించారు పరయన ఆలీన విధానం లేనే లేదని ఆయన అన్నారు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కమ్యూనిస్టుకూటమివైపు మొగ్గుచూపుతున్నటుగా ఉన్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య తిరిగి చర్చలు ప్రారంభించాలని కోరుతూ భద్రతా మండలి ఎట్టి అభిప్రాయం వెలిబుచ్చినా, దానిని ఇండియా అంగీకరించరాదని కూడా శ్రీ మేనన్ హెచ్చరించారు. ఇదిలా గా అభిప్రాయం వెలిబుచ్చడం కేవలం బిటోను తప్పించుకోవడానికి, కాశ్మీర్ సమస్యను తిరిగి భద్రతామండలికి తెచ్చి కాలయాపనకి పన్నాగమేకాగలదని ఆయన పేర్కొన్నారు.

కాశ్మీర్‌కు వచ్చిన భారత సైనికులు తమ కర్తవ్యాన్ని పూర్తి చేయడానికి అనుమతించకుండా, కాశ్మీర్ సమస్యను భద్రతామండలికి నివేదించవలసిందిగా ప్రభుత్వాన్ని శ్రీ హెచ్. వి. కామత్ (ప్రజాసోషలిస్టు పార్టీ) విందించారు.

భారతప్రభుత్వం అవలంబించిన అనుమతివిధానంవల్లనే కాశ్మీర్ సమస్య ఈ పాడు ఐక్యరాజ్యసమితితో చాటుతున్నదని శ్రీ కామత్ అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధివర్గం నాయకుడు పర్యాటకుడిగా వచ్చి దురుపోతరావడంవల్ల భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఛాగ్లా శ్రీ కామత్ అభినందించారు.

పైలెట్‌కు ప్రత్యామ్నాయాల గురించి సమితి సూచనలు

నేడు ప్రసంగించిన సభ్యులందరిలో శ్రీ కృష్ణమేనన్ చాలా ఉద్వేగంతో మాట్లాడారు. కాశ్మీర్ సమస్యపై భద్రతా మండలిలో జరిగిన చర్చలపై సమర్థవంతమైన సభ్యులు ఇంకేమి కాగల ప్రతినిధివర్గానికి నాయకత్వం

(మిగతా 6వ పేజీలో)

ఫర్‌ఫర్ గవర్నర్ అపహరణ

అడ్డిస్‌అబాబా, ఫిబ్రవరి 14 (ఏ ఎఫ్ పి)

ఫర్ ఫర్ ఇథియోపియాలో వి గవర్నర్‌ను సోమాలి సైనికులు అపహరించారని అధికారికవార్తా పేడిక్కడ ప్రచారం చారు

ఫర్ ఫర్ యోగదినుకు 250మైళ్ళ ఉత్తరంగా ఉంది

సోమాలియా రాజధాని యోగదిను లోని ఇథియోపియా కాన్సులు కార్యాలయం పిబ్బందినికూడా సోమాలియా అధికారులు అరెస్టుచేశారని ప్రకటించారు ఆదేశాలంలో యోగదిను లోని ఇథియోపియన్లను అనేకమందిని కూడా అరెస్టుచేశారు

విమాన ప్రమాదంలో ముగ్గురి మరణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

తూర్పు రంగంలో ఒక విమాన ప్రమాదంలో ఫ్లయింగ్ ఆఫీసర్ బి. ప్రకాశ్, శ్రీ సోహన్ ఖలాసీ, శ్రీ నిగ్ర బహదుర్ మరణించినట్టు రక్షణశాఖ పత్రికా ప్రకటనలో తెలిపినది.

లోక్‌సభ నుండి సోషలిస్టు సభ్యుని తొలగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి టి ఐ)

లోక్‌సభలో సోషలిస్టు సభ్యుడు శ్రీ మనిరామ్‌బాగ్రి నేడు ఒక వాయిదా తీర్మానానికి అనుమతినిచ్చే విషయంపై స్పీకర్ రూలింగ్‌ను ఉల్లంఘించినందున స్పీకర్ శ్రీ హుకమ్‌సింగ్ ఆయనను సభనుండి వైదొలగవలసినదిగానూ, తిరిగి నేటి సమావేశంలో పాల్గొనవలదని ఆదేశించారు

ఆయన వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరించానని, ఆ విషయాన్ని సభలో ప్రస్తావించడానికి వీలు లేదని స్పీకర్ ఆయనకు తెలిపారు. అనిర్ణయం సభ్యునికి సంతృప్తికరంగా లేకపోతే తమగదిలోకివచ్చి సంభాషించవచ్చునని స్పీకర్ అన్నారు

కాని శ్రీ బాగ్రి స్పీకర్ గదిలోకి వెళ్ళడానికి నిరాకరించి ఈ వ్యవహారమేదో సభలోనే తెలపాలని వాదించారు.

కూర్చోవలసినదిగా స్పీకర్ కోరినప్పటికీ శ్రీ బాగ్రి వినకపోగా ఆయనను సభనుండి వైదొలగాలని ఆదేశించారు.

జెనీవా సభ నుండి రష్యా నిష్క్రమించే సూచన

నోసెంకో అదృశ్యమైన కారణంగా

మాస్కో, ఫిబ్రవరి 14 (ఎ ఎఫ్ పి)

సోవియెట్ నిపుణులలో ఒకరు అదృశ్యమవడాన్ని పురస్కరించుకొని జెనీవా నిరాయుధీకరణ మహాసభనుండి తమ ప్రతినిధి వర్గాన్ని ఉపసంహరించుకోవాలని సోవియెట్ ప్రభుత్వం యోచిస్తున్నట్టు నేడిక్కడ అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసినది.

యూరిపోసెంకో అనే ఆ నిపుణుడు ఇటీవలే పశ్చిమరాజ్యాల ఆశ్రయం కోరాడు.

ఫిబ్రవరి 12వ తేదీన అమెరికా ప్రభుత్వానికి సోవియెట్ ప్రభుత్వం సోసెంకో "అపహరణపై" అధికారికంగా ఆక్షేపణ తెల్పుతూ ఒక లేఖ వ్రాసినదిగానిలో ఈ వ్యవహారం తీవ్ర పరిణామాలకు దారితీయగలదని హెచ్చరించినది,

ఇది ఇలా ఉండగా సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో అమెరికా రాయబారి ఫాయ్‌కోవ్లార్‌ను పిలిపించి మాట్లాడారు సోసెంకో వ్యవహారాన్ని గురించే ఈ సమావేశం జరిగినట్టుబారు చెప్పారు

సోసెంకోతో రష్యా అధికార్ల ఇంటర్‌వ్యూకు అమెరికా ఏర్పాటు

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 14

అశ్రయ కోరుతూ తమవద్దకువచ్చిన సోవియెట్ ప్రతినిధి వర్గ సభ్యుడు సోసెంకోతో సోవియెట్ అధికారుల ఇంటర్‌వ్యూకు ఏర్పాటు చేస్తున్నట్టు విదేశాంగ శాఖ నేడు ప్రకటించినది సోసెంకో ప్రస్తుతం అమెరికాలో ఉన్నాడని కూడా ఆ ప్రకటన తెలిపినది.

ఇటువంటి ఇంటర్‌వ్యూకు సోసెంకో అంగీకరించినట్లు ఆ ప్రకటన తెలిపినది. ఇంటర్‌వ్యూత్వరలో జరగగలదని, ఇంటర్‌వ్యూ సమయంలో అమెరికా ప్రతినిధులు పోజరై ఉండగలరని ఆ ప్రకటన తెలిపినది.

కాశ్మీర్‌లో పరిపాలనా సంస్కరణలు

పచ్చీకారం జమ్మూలో తిరిగి

శ్రీ శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

కాశ్మీర్‌లో శాంతియత్న, పరిపాలన సంస్కరణల గురించి పార్టీపోలియోలేని కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పచ్చీకారంలో రాష్ట్ర నాయకులతో చర్చలు తిరిగి కొనసాగిస్తారు.

ఫిబ్రవరి 20 నాడు ఇయన జమ్మూ చేరేమూడురోజులుండవచ్చు. ఫిబ్రవరి 22 నాడు లేదా ఆ మర్నాడు ఆయన ఢిల్లీ కాలవచ్చు.

ఫిబ్రవరి 19వ తేదీనాడు ప్రారంభమవుతున్న రాష్ట్ర అసెంబ్లీబడ్జెట్ సమావేశం పరిదర్శనంగా కాశ్మీర్ సభ్యులంతా జమ్మూలో ఉంటారు గమనార్హమే శాస్త్రి జమ్మూను కార్యరంగంగా ఎన్నుకున్నారు.

వి. టి. కృష్ణమాచారి భౌతిక కాయానికి అంత్యక్రియలు

మద్రాసు, ఫిబ్రవరి 14 (పి టి ఐ)

నిన్న రాత్రి ఇక్కడ కాలధర్మంచెందిన వి. టి. కృష్ణమాచారి భౌతికకాయానికి నేటి మధ్యాహ్నం అంత్యక్రియలు జరిగాయి

ఆయన పెద్దకుమారుడు, మద్రాసు అడ్వొకేటు జనరల్ అయిన శ్రీ వి.కె. తిరువెంకటాచారి చితికి నిప్పంటించారు.

"ప్రణాళికా వ్యవస్థకు మార్గదర్శి"

వి. టి. కృష్ణమాచారికి రాష్ట్రపతి జోహార్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

ప్రణాళికా సంఘం తొలి ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి కృష్ణమాచారి మృతిపట్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ తమ గాఢసంతాపం వెలిబుచ్చారు.

శ్రీ కృష్ణమాచారి కుమారుడు శ్రీ తిరువెంకటాచారికి పంపిన సందేశంలో "పరిపాలనాదక్షుడు, ప్రణాళికలకు గొప్ప మార్గదర్శకుడు అయిన శ్రీ వి టి. కృష్ణమాచారి మృతివార్తతో జాతి జాలా విచారం కలిగించింది. ఆయన కాపు ఆత్మమిత్రుడుకూడా. మీకు కలిగిన ఈ సంతాపంలో అందరం పాలు పంచుకుంటున్నాము. మీ కుటుంబ సభ్యులందరికీ నా సానుభూతిని తెలియజేయండి" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి శ్రద్ధాంజలి

శ్రీ వి టి కృష్ణమాచారి మృతికి దేశం యావత్తు విచారిస్తున్నదని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్

(మిగతా 6వ పేజీలో)

అత్యవసర పరిస్థితి రద్దు చేయాలని రాజ్యసభలో అభ్యర్థన

కమ్యూనిస్టు సభ్యుడు భూపేష్‌గుప్తా తీర్మానం ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (యు.యస్.ఐ)

ప్రజాస్వామ్య సూత్రాలను, రాజ్యాంగాన్ని పరిరక్షించే నిమిత్తం, ఇండియా పట్ల ప్రపంచంలో మరింత సదభిప్రాయం కలిగించే నిమిత్తం అత్యవసర పరిస్థితిని రద్దు చేయాలని కోరుతూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా రాజ్యసభలో నేడు తీర్మానం ప్రతిపాదించారు.

చైనీయులు యుద్ధవిరమణ అమలు జరిపి 15 మాసాలు గడిచిపోయినప్పటికీ పరిహారంలో తిరిగి పోరాటం మొదలైనే సూచనలు లేవని చెబుతూ, యుద్ధవిరమణ స్థిరపడినదని పరిస్థితి మెరుగైనదని శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు.

ఈ పరిస్థితులలో, అత్యవసర పరిస్థితిని కొనసాగించ వలసిన అగత్యం లేదని ఆయన అన్నారు.

కృష్ణా జిల్లాలో ఆర్.టి.సి.ఉద్యోగుల సమ్మె విరమణ

మచిలీపట్నం, ఫిబ్రవరి 14 (పి. టి. ఐ)

గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న రోడ్డురవాణా కార్పొరేషన్ జాతీయకార్మిక సంఘ సభ్యులు సమ్మె విరమించి, నేటి ఉదయం తిరిగి పనిలో పాల్గొనేశారు.

తమ సమస్యలను పరిశీలించడానికి ఆర్. టి. సి. అధికారులు అంగీకరించారని వారు పేర్కొన్నారు

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలు వాయిదా

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

ఈనెల 18,23 తేదీలలో మధ్య జరగవలసిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నికలను వాయిదావేసినట్టు ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి శ్రీ ఎం. పి. కృష్ణప్ప నేడు ప్రకటించారు.

21వ తేదీన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని పురస్కరించుకుని యీ ఎన్నికలను వాయిదా వేశారు.

కామరాజ్‌కు నగరంలో 23న పౌర సన్మానం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 పి. టి. ఐ

ఈనెల 23వ తేదీన హైదరాబాద్ వస్తున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌కు పౌరసన్మానం చేయడానికి నగరమున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది.

కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీకి నాయకుని ఎన్నికను వర్తమానపరచడానికి శ్రీ కామరాజ్ ఈనెల 23వ తేదీన నగరానికి రామన్న విషయం పాఠకులకు విదితమే.

విశాఖ ప్రాంతంలో ఉక్కు కర్మాగారం

నివేదిక ఇంకా అందలేదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పిటిఐ)

హోం స్పేట గోవా ప్రాంతంలో ఉక్కు కర్మాగార స్థాపనావకాశాలపై నివేదిక ఇప్పుడిప్పుడే అందినదని బైలదిల్ల విశాఖపట్నం ప్రాంతంలో కాశ్మీర్ స్థావనావకాశాలపై నివేదికకు ఇంకా ఎదురుచూస్తున్నామని ఆయన లోక్‌సభలో ఉక్కు గనులశాఖ ఉపమంత్రి అన్నారు.

సైప్రస్‌లో ఆంగ్లో అమెరికన్ శాంతిదళం ఉనికిపై మకారియోస్ జార్జిబాల్ చర్చల వైఫల్యం

కోనియా, ఫిబ్రవరి 14 (రాయిటర్)

సైప్రస్‌లో బ్రిటన్ అమెరికాల శాంతిదళాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదనపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు సైప్రస్ అధ్యక్షులు మకారియోస్‌తో అమెరికా విదేశాంగశాఖ ఉపకార్యదర్శి జార్జిబాల్ జరిపిన చర్చలు విఫలమైనాయని దౌత్యవర్గాల వార్తాకథనాలు సూచిస్తాయి

మకారియోస్ మ జార్జిబాల్ మూడు రోజులలో పి పార్లు కలుసుకున్నారు.

దీనివల్ల యింతటితో చర్చలు ముగిసట్టు కాదని ముందు ముందు యింకా చర్చలు జరపాలని జార్జిబాల్ అశిస్తున్నారని వారంటున్నారు

భద్రతామండలిలో తమ వాదాన్ని వివరించడానికి సైప్రస్ ప్రతినిధులు త్వరలో అక్కడికి వెళ్లనున్నారని కూడా దౌత్యవర్గాలవారు అంటున్నారు.

ఇది ఇలా ఉండగా, సైప్రస్‌కు వందమైళ్ళలో ఉన్న బ్రిటిష్ కందరస్ నౌకాశ్రయంలోని విమాన నౌకలన్నిటినీ వదిలివేసి, నౌకాశ్రయాన్ని టర్కీ నౌకాదళానికి వప్పజెప్పినదని ఆ ప్రాంతంలోగల టర్కీ సేనలను సంసిద్ధతలోఉంచినదని అంకారా నుంచి అనధికార వార్తలువస్తున్నాయి

కాంబిడెం కమాండర్ జనరల్ పీటర్ యంగ్‌తో చేరడానికి మేజర్ జనరల్ రిచర్డ్ జారీ పెరి బ్రిటన్ మండి సైప్రస్‌కు వెడుతున్నారు

సైప్రస్ ఉపాధ్యక్షుడు కుచుక్ కమూకా జార్జిబాల్‌కలుసుకున్నారు ఆయనయిదారోజు మధ్యాహ్నం అంకారా మీదుగా లండన్‌కు బయలుదేరవచ్చునని భావిస్తున్నారు.

శిస్తు సత్యాగ్రహాలపై సంగారెడ్డిలో లాఠీచార్జి

హైదరాబాద్, ఫిబ్రవరి 14 ఎ.ఎన్.ఎస్.

సత్యాగ్రహోద్యమంలో గుంటూరు జిల్లా ప్రకాశం, సంగారెడ్డిలో లాఠీచార్జి జరిపి కార్యాచరణసమితి అందజేసిన సమాచారాన్నిబట్టి నేటి విశేషాలు,

గుంటూరుజిల్లాలో కూడా ఉద్యమం ప్రారంభించడంతో సత్యాగ్రహం 19 జిల్లాలకు వ్యాపించినట్టయింది. సంగారెడ్డిలో ఒక జిల్లాలోమాత్రం ఇంకా సత్యాగ్రహం ప్రారంభం కాలేదు.

ప్రకటించిన కార్యక్రమాను సారం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ మోటూరి హనుమంతరావు, శ్రీ వగుబారి కోటేశ్వరరావు శ్రీ మోపె గుంటూరు కలెక్టరాఫీసు ముందుసత్యాగ్రహం చేశారు.

ఏలూరులో పార్లమెంటుసభ్యురాలు శ్రీమతి వి విమలాదేవి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరీ ఆఫీసు ముందు కొంతమంది సత్యాగ్రహుల బృందానికి నాయకత్వం వహించారు

చిత్తూరుజిల్లాలోని కుప్పంలో శాసన సభ్యుడు శ్రీ వి ప్రకాశే లు సత్యాగ్రహం చేశారు.

పీడ్రీపేటలో మ గోలు గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతి ఆచార్ 14 మంది మహిళా సత్యాగ్రహులకు నాయకత్వం వహించారు. కొవ్విలి సభ్యుడు శ్రీ పి గురుపారెడ్డి 28మందితో కలసి తహశీల్ ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు

సంగారెడ్డిలో 34 మంది సత్యాగ్రహులపైన పోలీసులు లాఠీచార్జి చేశారని ఆరుగురు సత్యాగ్రహులకు తీవ్రంగా గాయాలు తగిలాయని అఖిలపక్ష కార్యాచరణ సమితి ప్రకటించింది

సంగారెడ్డిలో సత్యాగ్రహం చేసిన వారిందరినీ అరెస్టుచేశారు. గాయపడిన వారికి పోలీసు స్టేషన్‌లోనే చికిత్స చేశారు

నేడు మధ్యాహ్నం 2-30 గంటల వరకు అందిన సమాచారాన్నిబట్టి ఈ దిగువ పేర్కొన్నవి సత్యాగ్రహం జరిగింది

నెల్లూరు జిల్లాలోని పొదిలి గుంటూరు జిల్లాలోని తెనాలి, రేపల్లె, వరవరాలపేట, గురజాల, చిత్తూరు జిల్లాలోని కుప్పం, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, పోలవరం, భీమవరం, విజాయవాడ పట్టణం.

రాష్ట్రంలోని 89 కేంద్రాలలో 2142 మంది సత్యాగ్రహం చేశారని, వారిలో 282 మందిని అరెస్టు చేయడం జరిగిందని కార్యాచరణ సమితి ప్రకటించింది.

కొత్తగా సత్యాగ్రహం ప్రారంభించిన గ్రామాలు అలూరు, వందికొట్టూరు పెద్దాపల, పత్తికొండ, జోగిపేట

హుజూర్ నగర్‌లో విద్యార్థులు పోలీసుల అశ్వారోహులకు వ్యతిరేకంగా ఊరేగి పూజరిపారు

జోగిపేటలో శ్రీ బసవమాణయ్య నాయకత్వంలో 500 మంది సత్యాగ్రహం చేయగా వారిలోనుండి 81 మందిని అరెస్టుచేశారు

జిల్లాలవారీగా సత్యాగ్రహుల సంఖ్య దిగువ పేర్కొనడం ఉంది

నల్లగొండ: కేంద్రంలో 345 మంది సత్యాగ్రహం చేశారు ఖమ్మం కేంద్రాలలో 240మంది సత్యాగ్రహం చేశారు 22మంది అరెస్టుచేశారు వరంగల్‌లో 5 కేంద్రాలలో 17మంది సత్యాగ్రహం చేశారు మెదక్‌లో 4 కేంద్రాలలో 172 మంది సత్యాగ్రహం చేశారు 160మంది అరెస్టు చేశారు ఆదిలాబాద్‌లో ఒక కేంద్రంలో 21మంది సత్యాగ్రహం చేశారు నిజామాబాద్‌లో [illegible] కేంద్రాలలో 81 మంది సత్యాగ్రహం [illegible] అరెస్టు చేశారు శ్రీశాకుంతలలో 241 [illegible] తూర్పు గోదావరిలో 64 పశ్చిమ గోదావరిలో 74 కృష్ణాలో 19

(మిగతా 6వ పేజీలో)

బ్రిటన్ సమ్మక దోహానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో బ్రిటన్ ప్రతినిధివర్గం అవలంబించిన వైఖరిపట్ల కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు ఆందోళన వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది,

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన అతి ప్రధానమైన విషయాలపట్ల భారత దేశం వైఖరిని బ్రిటిష్ ప్రతినిధివర్గం పూర్తిగా విస్మరించినదుకు పార్లమెంటరీపార్టీ కార్యవర్గసభ్యులు విచారం ప్రకటించారు.

కార్యవర్గ సమావేశానికి కేంద్రమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హాజరైనారు,

కార్యవర్గం లాంఛనంగాఒకతీర్మానాన్ని ఆమోదించినప్పటికీ, పలువురు కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఉండిన పార్లమెంటు సభ్యులు అనేకమంది సంయుక్తంగా జారీచేసిన ప్రకటనలో బ్రిటన్ వైఖరిపట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చుతూ, బ్రిటన్ తన వైఖరిని మార్చుకోగలదని ఆశాభావం ప్రకటించారు.

పార్లమెంటు ఉభయ సభలకుచెందిన 51 మంది కాంగ్రెస్ సభ్యులు ఈ ప్రకటనపై సంతకం చేసారు, వారిలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్, శ్రీయుతులు మహావీర్ త్యాగి, హెచ్. వి. నాథర్, భగవతీ ఝా ఆజాద్, వి. డి. పాండే యన్ యం లింగమ్, దేవకీనందన్ నారాయణ్ కె. పరమానందయ్య బ్రజేశ్వర్ ప్రసాద్ బి, కె పి సిన్హా ఉన్నారు.

ఒకవైపు ఇండియా-పాకిస్తాన్‌లమధ్య సంఘర్షణ మరొక వైపు ఇండియా-బ్రిటన్‌ల మధ్య సంఘర్షణ బలహీన పరచే విధంగా బ్రిటన్ ఇట్టి వైఖరి అవలంబించి ఉండరాదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ ప్రకటన ఇంకా ఇలా పేర్కొంటున్నది.

"కాశ్మీర్ సమస్యపై భద్రతామండలి చర్చలో బ్రిటిష్ ప్రతినిధివర్గం వెలిబుచ్చిన అభిప్రాయాలు మాకు విస్మయం కల్గించాయి. బ్రిటన్ అవలంబించిన పాకిస్తాన్ అనుకూల వైఖరి భారతీయులను ఉద్వేగపరచింది.

కామన్ వెల్త్‌లోను ఇతరంగాను పన్నిహిత సంబంధాలను కలిగివున్న దేశం, ఇలా వ్యవహరిస్తుందని ఇండియా ఎన్నడూ ఊహించనైనా లేదు, ఇతరవిషయాలు ఏమైనప్పటికీ, కాశ్మీర్ సమస్యలోని జటిలమైన అంశాలను బ్రిటన్ పూర్తిగా అవగాహన చేసుకొని ఉండకపోవడం అందరూ ఆశ్చర్యపడ్డారు. ఇటి పరిస్థితిలో బలప్రయోగానికి సిద్ధపడిన పాకిస్తాన్‌కు అనుగ్రహం ప్రసాదించేనిమిత్తం బ్రిటన్ ఇట్టి వైఖరిని అవలంబించడం సమర్థనీయంకాదు.

బ్రిటిష్ ప్రతినిధివర్గం వైఖరి చాలా ఆందోళనకరంగా ఉన్నది. బ్రిటన్ నిష్పక్షపాత వైఖరిని అవలంబించి తదనుగుణంగా వ్యవహరించ వలసిందిగా సమితిలోని తమ ప్రతినిధివర్గాన్ని ఆదేశించగలదని ఆశిస్తున్నాము.

శాస్త్రి సమ్మక దోహానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో బ్రిటన్ ప్రతినిధివర్గం అవలంబించిన వైఖరిపట్ల కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడు ఆందోళన వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది,

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన అతి ప్రధానమైన విషయాలపట్ల భారత దేశం వైఖరిని బ్రిటిష్ ప్రతినిధివర్గం పూర్తిగా విస్మరించినదుకు పార్లమెంటరీపార్టీ కార్యవర్గసభ్యులు విచారం ప్రకటించారు.

కార్యవర్గ సమావేశానికి కేంద్రమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి హాజరైనారు,

కార్యవర్గం లాంఛనంగాఒకతీర్మానాన్ని ఆమోదించినప్పటికీ, పలువురు కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఉండిన పార్లమెంటు సభ్యులు అనేకమంది సంయుక్తంగా జారీచేసిన ప్రకటనలో బ్రిటన్ వైఖ

పంచాంగం

శనివారం

15-2-64

శోభకృత్నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధనవిదియ సాయంత్రం 4-52 వరకు, పూర్వాభాద్ర తెల్ల వారుజామున 4-54 వరకు, వర్జ్య వగలు 11-44 మొదలు 1-18 వరకు

రంజాన్ పండుగ

వ్యాపారస్తులకు:- వెనకబడ్డగాలాలు ముందు ప్రత్యేకమాలు తేజి. మాసెలు నిలకడగా ఉండవు రవదినములు తేజి.

రైతులకు:- మరణయోగ ముండుటచే మామూలుపనులు చూచుకొనుట యుక్తము

మంచిచెడ్డలు:- అధికారులను కలుసుకొనుటకు, పుణ్యకార్యాలకు, విద్యాభివృద్ధికి, వౌకర్లను పెంచుటకు ప్రయాణాలకు, సమావేశాలకు, వ్యాయామ క్రీడలకు బంధువులతో వ్యవహరించుటకు మంచిది.

అదృష్ట సంఖ్యలు:- 6.8.3.

ఆంధ్రభూమి

శనివారం, 15 ఫిబ్రవరి, 1964

కామన్వెల్తు సభ్యత్వం

వాయిదా మీద వాయిదా పడుతూ భద్రతామండలి కాశ్మీర్ చర్చ పీతవడక నడుస్తున్నది. మండలి లోపల జరిగే తతంగం కన్న బైట వివిధదౌత్య కార్యాలయాల్లో నడుస్తున్న సంరంభం ఎక్కువగా ఉంది. అక్కడ మన ప్రతినిధి వర్గానికి యిక్కడ కేంద్ర ప్రభుత్వానికి పర్ పాటిక్ డిన్ ప్రసంగం పట్ల తీక్ష్ణమైన ఆగ్రహం కలిగిన మాట వాస్తవం. ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం కూడా జరిగింది. మంగళవారం వాడు న్యూయార్కులో పర్ పాటిక్ డిన్ యిచ్చిన విందుకు ఒక్క భారతీయ ప్రతినిధి కూడా వెళ్ళలేదు. భారతీయుల మనస్సు ఎంత గాయపడిందో దానివిబట్టి బ్రిటిష్ వారికి, అమెరికన్లకు అర్థమై ఉండాలి. అసాధారణ పరిస్థితులలో తప్ప అలాంటి బహిష్కరణ జరగదు. లండన్‌లో మన రాయబారి డాక్టర్ మెహతా బ్రిటిష్ విదేశాంగమంత్రిని కలుసుకుని, ఆక్షేపణ తెలిపారు. ఇక్కడ ఢిల్లీలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి బిటిష్ రాయబారిని పిలిపించి ఆక్షేపణ తెలిపారు.

మన పార్లమెంటు సభ్యులలో కొందరుతీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు. బ్రిటన్ యింత పాషికంగా ప్రవర్తించి, యింత బాహాటంగా పాకిస్తాన్‌ను సమర్థిస్తున్న తరవాత భారతదేశం యింక కామన్వెల్తులో ఉండడం అసందర్భమని చాలా మందికి తోస్తున్నది. విడిపోవడమే గౌరవప్రదమంటున్నారు. సర్ పాట్రిక్ డీన్ ధర్మమా అని. బ్రిటన్ పరపతి నేడు మన దేశంలో చాలాదెబ్బతిన్నది. ఎందుకలా ప్రవర్తించాడాయన? తన ప్రభుత్వం సలహాపైననే అంత తీవ్రంగా మాట్లాడాడా? అని కొందరికి సందేహంగా ఉంది. అది అనవసర జిజ్ఞాస. కన్సర్వేటివ్ ప్రభుత్వపు ప్రతినిధిగా సర్ పాట్రిక్ డీన్ తన లో అంతర్లీనంగా యింకా ఉన్న సామ్రాజ్య వాదాన్ని బైట పెట్టాడంతే.

భద్రతామండలి చర్చ చివరకు ఎలా ముగుస్తుంది?— అనేదిమన ప్రస్తుత సమస్య. బ్రిటన్ అమెరికాల కిప్పుడు మూడు మార్గాలున్నాయి. ఒకటి: పాకిస్తాన్‌కు అనుకూలమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టడం. పెడితే తీర్మానం వెగ్గినా, రష్యా విధిగా వీటో చేస్తుంది. రెండు: మొత్తం పదకొండుగురు సభ్యులూ కలిసి ఏకగ్రీవంగా ఒక అభిప్రాయాన్ని వెలువరించి అక్కడితో వదలివేయడం. ఇండియాకుఆమోదయోగ్యం కాని అభిప్రాయాన్ని వ్యక్తీకరించడానికి రష్యా చకోస్లవేకియా ప్రతినిధులు అంగీకరించరు. ఒక్కరు వ్యతిరేకించినా, మండలి తరఫున అభిప్రాయాన్ని ప్రకటించనని మండలి అధ్యక్షుడైన బ్రెజిల్ ప్రతినిధి స్పష్టం చేశారు అదీ పోగా మిగిలిన మూడవ మార్గం: పాక్ అభియోగాన్ని కేవలంచర్చించివదిలివేయడం

పై మూడింటిలో దేనిని అనుసరిస్తే పాకిస్తాన్‌కు ఎక్కువ సహాయకరంగా ఉంటుందనేది బ్రిటన్ అమెరికాలు ఇప్పుడు లెక్కలుకోవాలి. నిర్ణయం కష్టంగా ఉంది కనక వాయిదాలతో జాప్యం చేస్తూ వస్తున్నారు. ఈ సమావేశం కారణంగాబ్రిటన్-ఇండియాల మైత్రి గాయపడింది. మన నిస్పృహ సంపూర్ణమై కామన్వెల్తు నుండి వైదొలగవలసిన పరిస్థితి వస్తే, మనకు నష్టం లేకపోలేదు. కాని, ఒక విధంగా చూస్తే, బ్రిటన్ కూడా నష్టపడుతుంది. కామన్వెల్తు దేశాలన్నింటిలోనూ పెద్దదైన ఇండియా వైదొలగితే, కామన్వెల్తు తప్పకండా బలహీనపడి అంతర్జాతీయంగా బ్రిటన్ ప్రతిష్ఠదెబ్బతింటుంది.

ఐతే—యీ ఉద్రేక సమయంలో మనం తొందర పడనక్కరలేదు. కన్సర్వేటివ్ ప్రభుత్వం అసభ్యంగాప్రవర్తించిన మాట వాస్తవమే; కాని యిటీవల ఆ ప్రభుత్వం చాలా పొరపాట్లు చేసి తన గొయ్యి తానే తవ్వుకుంటున్నది. స్వదేశంలోనే అప్రతిష్ఠ పాలైంది బ్రిటన్‌లో త్వరలో జనరల్ ఎన్నికలు జరుగనున్నాయి ఈపారి లేబర్ పార్టీ నెగ్గడం ఖాయమనిదాదాపుఅందరూ అంటున్నారు. సూచనలన్నీ అలాగే ఉన్నాయి. కాశ్మీర్ విషయంలో లేబరు పార్టీ మనస్సిని సమర్థిస్తుందని కాదు. కాని కొంత నిగ్రహంతో ప్రవర్తిస్తుంది. ఇలాంటి ఉద్రిక్త ఘట్టాలు లోగడ కూడా కొన్ని వచ్చాయి. సూయజ్ యుద్ధసమయంలో బ్రిటన్‌ను మనం ఘాటుగానే విమర్శించి. బాహాటంగా వ్యతిరేకించాము. అప్పటి బ్రిటిష్ ప్రవర్తన గర్హించదగినదే కాని, ఆ తగాయిదాతో మనకు ప్రత్యక్ష సంబంధం లేదు. ఈజిప్టు తద్వారా అరబ్బు రాజ్యాల స్నేహాన్ని వాంఛించి ఇప్పుడు సత్రువుగా చూశాము. ఇవాళ అరబ్బురాజ్యమైన మొరాకో మనకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను సమర్థిస్తున్నది! ఎవరి స్వార్థం వారిది. ఈ చిక్కుముళ్ళన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

శ్రీ "వి. టి. కె."

ఆరముగ్గిన ఎనభై మూడేళ్ళ పూర్ణాయుర్దాయంతరువాత శ్రీ వి. టి. కృష్ణమాచారి అస్తమించడంతో, సమర్థుడైన పరిపాలనాదక్షునికి దేశం కడసారి వీడ్కోలిచ్చింది. అరవై సంవత్సరాలపాటు ఆయన పరిపాలనా దక్షుడిగా వివిధ రంగాలలో నిర్విరామంగా కృషి చేశారంటే, నేటి తరానికి అత్యద్భుతంగా ఉండక తప్పదు. ఆ తరం వేరు, వారి ప్రతిభ వేరు అనిపిస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వపు హయాంలోనూ, స్వాతంత్ర్యానంతర ప్రభుత్వంలోనూసమానంగా రాణించి,ఉభయపాలక వర్గాలగౌరవాభిమానాలకూ పాత్రులైన వారిలో అగ్రగణ్యులు యిద్దరు: శ్రీ వి.టి కృష్ణమాచారి, శ్రీ ఎన్. గోపాలస్వామిఅయ్యంగార్. ఇద్దరూ ప్రధాని నెహ్రూ అభిమానాన్ని చూరగొన్నారు. ఆ యిద్దరూ వియ్యంకులవడం అటుంచుదాము. ఇద్దరూ చిన్న ఉద్యోగాలతో వేజీవితాన్ని ప్రారంభించి, అత్యున్నత పదవులలోకి వచ్చారు. ఉభయులూ స్వదేశ సంస్థానాలకు దివానులుగా పని చేశారు స్వాతంత్ర్యానంతరం గోపాలస్వామి అయ్యంగార్ కేంద్రంలో మంత్రి అయితే "వి.టి.కె." ప్లానింగ్ కమిషన్ వైస్—చైర్మన్‌గా ప్రణాళికల నిర్వహణకు ఎంతో కృషిచేశారు

శ్రీ వి టి కె. ది అతి నిశితమైన మేధస్సు దానికి తోడు నిర్వరామ కృషి. రాజకీయాలకు అతీతమైన సమ్యక్ దృక్పథం నిగ్రహం, పాలక వర్గపు ఆశయాలేమిటో గ్రహించి. వాటికనుగుణంగా నిర్దుష్టమైన పథకాలుతయారు చేసి అమలు పరిచే నేర్పు, అపారమైన కర్మశిక్షణ — యివన్నీ కలిసి ఆయనను ఆదర్శవంతమైన పరిపాలనా దక్షుడిగా రూపొందించాయి. ఆయన అస్తమయంతో ఒక విలక్షణమైన సంప్రదాయమే అంతరించిపోయిందా అనిపిస్తుంది ఆయన ఆత్మకుశాంతి కలుగుగాక.

ఉక్కు ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

నాలుగవ ప్రణాళికలో సాధ్యపడగలదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (యు ఎన్ ఐ) నాలుగవ ప్రణాళికలో గోవా బైలాదిల్లా (విశాఖపట్నం) ప్రాంతాలలో నిర్మించాలని సంకల్పించిన ఉక్కు కర్మాగారాలు పూర్తిఅయిన పిమ్మట దేశంలో 170 లక్షలమంది 60 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి జరగలదని అది దేశీయావసరాలన్నిటికి సరిపోగలదనీ కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

గోవా పోర్చుగీస్ ప్రాంతంలో ఉక్కు కర్మాగారం నిర్మాణానికి వివేదికలో సముఖత వ్యక్తమైనట్టు ఆయన పేర్కొన్నారు. విశాఖపట్టణం — బైలదిల్లా ప్రాంతంలో నిర్మించ సంకల్పించిన కర్మాగారంపై నివేదిక త్వరలో అందనున్నదని ఆయన వివరించారు.

ప్రపంచ కార్మిక సంస్థకు దక్షిణాఫ్రికా ఆక్షేపణ

జెనీవా, ఫిబ్రవరి 14 (రాయిటర్) సభ్యరాజ్యాలను సంస్థనుండి తొలగించడానికి వీలుగా అంతర్జాతీయ కార్మికసంస్థ నియమావళిని సవరించాలనే ప్రతిపాదన పట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిప్పు తీవ్ర ఆక్షేపణ తెలిపింది.

కార్మికసంస్థ నిర్వాహకమండలి సభ్యులకు ఈ ఆక్షేపణ పత్రం ప్రతులను పంచిపెట్టారు ఈ మండలి సమావేశం ఇక్కడ జరుగుతున్నది

జాతి వివక్షతా విధానాన్ని అనుసరిస్తున్న దేశాలను సంస్థనుండి పర్జేండ్ చేయడానికి వీలుగా నియమావళికి దక్షిణాఫ్రికా విధానాల పరిశీలక ప్రత్యేక సంఘం చేసిన సవరణలపై ఈ మండలి చర్చిస్తున్నది.

లిమస్సాల్‌లో గ్రీక్ టర్కిష్ వర్గాలమధ్య పోరాటం నిలుపుదల

50మంది మరణించినట్టు

బ్రిటిష్ వర్గాల అంచనా

నికోసియా, ఫిబ్రవరి 14 (రాయిటర్) లిమస్సాల్ పట్టణంలో వేడుటర్కిష్ గ్రీక్ వర్గాల మధ్య ఉదయం వీధులలో చెలరేగిన దారుణ సంఘర్షణలలో 50మందివరకు మరణించినట్టు బ్రిటిష్ సైనికవర్గాల అంచనా యుద్ధవిరమణపై పర్యవేక్షణ జరుపున్న బ్రిటిష్ సైన్యాధికారి మధ్యాహ్న సమయానికి పోరాటం నిలుపుదలకు ఉభయవర్గాలను ఒప్పించారు

పైత్రస దక్షిణప్రాంతంలో మస్సాల్‌లో నిన్న సంఘర్షణలు చెలరేగినట్టు వార్త అందిన వెంటనే బ్రిటిష్ సేనాని జనరల్ పీటర్ యంగ్ హెలికాప్టర్‌లో పటాపటిగా అక్కడికి వెళ్ళారు.

రాజకీయ పర్యావలోకనం

ఆగ్నేయఆసియాసమస్యలు: సోవియట్ దృక్పథం

ఆగ్నేయఆసియాదేశాలు తమ స్వాతంత్ర్యాన్ని పూర్తిచేసుకుని దాన్ని బలపర్చుకుని ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధి కోసం తీవ్రమైన కార్యక్రమాలను అమలు జరుపుకోవాలనే నేడు పరిస్థితులు అనుకూలంగా వున్నాయని ప్రొ॥ గూబర్ విశ్వాసం ఆ దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని బలపర్చుకోడానికి వలస విధానం ఫలితంగా సంభవించిన ఆర్థిక దుస్థితిని పూర్తిగా తొలగించుకోడానికి జరిగే పోరాటాలకున్న అవిభాజ్య సంబంధాన్ని చక్కగా గుర్తిస్తున్నాయనేది స్పష్టం ఈ సందర్భంలో ఇండియా, ఇండోనీషియా, బర్మాదేశాల విదేశాంగ విధానాలలో, ఏకూటమికీ చెందకుండా అలీనంగా వుండాలనే ధోరణి ప్రాముఖ్యత వహిస్తోందనికూడా గూబర్ అన్నారు అలాటి విదేశాంగ విధానం ఆ దేశాల జాతీయ ప్రయోజనాలకు అనుగుణ్యంగా వేరువేరు స్వతంత్ర ఆర్థిక విధానాన్ని అభివృద్ధి చేసుకోడం పరిశ్రమలను పెంపొందించుకోడం, విదేశీ గుత్త పెట్టుబడులకు కట్టుబాట్లు పెట్టడం, ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేసుకోడం, అనే విధానంతో అది ముడిపడి ఉంది

మిలిటరీ కూటములతో ముడిపెట్టుకుని వుండట వల్ల కొన్ని ఆగ్నేయ ఆసియా దేశాలు తమ స్వాతంత్ర్యాన్ని బలపర్చుకోడానికి అవసరమైన సంస్కరణలను స్వేచ్ఛగా అమలు జరుపుకోలేని స్థితిలో పడిపోయాయి అందుకతనంటే ఆ విధానంవల్ల విదేశీ గుత్త పెట్టుబడిపై ఆధారపడివుండక తప్పదు సామ్రాజ్యవాద దేశాలు పరిశ్రమలకు ముడిపదార్థాలను సరఫరా చేసే దేశాలుగానే వుండిపోవడమనే స్థితి మారదు కాని అక్కడ కూడా స్వతంత్ర విధానాన్ని అవలంబించాలనే ధోరణి తప్పనిసరిగా తలఎత్తుతుంది. ఈ ఆగ్నేయ ఆసియా దేశాలలో ఇంకో ధోరణి కూడా కనిపిస్తోంది. అదేమిటంటే, తమ జాతీయ ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు వేసుకోవాలనే ప్రయత్నాలూ అదుకు సోషలిస్టు దేశాల అనుభవాన్ని ఉపయోగించుకోవాలనే కోరిక. ఇండియా, ఇండోనీషియా, బర్మాదేశాలలో ఇందుకు తీవ్రమైన ప్రయత్నాలే జరుగుతున్నాయి.

సోషలిజంలోకి పరిణామం

సోషలిజాన్ని వెలకొల్పుకోవడం ఏలాగఅనే సమస్యపై ఆసియాదేశాలలో నేడు ఎక్కువ తీవ్రమైనచర్చలు జరుగుతున్నాయి దీనిపై ప్రొ॥ గూబర్ ఇలాఅన్నారు: "ఇది, మన ఏరకమైన సోషలిజాన్ని నెలకొల్పగోరుతున్నాము అనే దాని పై ఆధారపడివుంటుంది ఉదాహరణకుఇండోనీషియాలో జాకుకర్నో

ఓ. పి. మెహరోత్రా

సోవియట్ యూనియన్‌లో సోషలిజం నిర్మించబడిన పద్ధతికి పూర్తిగా వేరైన మరోపద్ధతిలో సోషలిజాన్ని నిర్మించాలని కోరుతున్నాడు."

సోషలిజాన్ని నిర్మించడమనే సమస్యకు సంబంధించినంతవరకు "ఉత్పత్తి పాదకాలు ప్రభుత్వపరంకావడం, మనిషిపై మనిషిసాగించే దోపిడిని నిర్మూలించడం "అవసరమని ఆయనఅన్నారు.

ప్రొఫెసర్ గూబర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన ప్రాచ్య వ్యవహారాల 26వ పర్యవేక్షణ మహాసభకు సోవియెట్ ప్రతినిధిగా వచ్చారు ఆయన గత 40 ఏళ్లుగా ఆగ్నేయ ఆసియా దేశాల చరిత్ర పై పరిశోధనలు చేస్తున్నారు ఢిల్లీ మహాసభకు "ఆగ్నేయ ఆసియా దేశాల జాతీయ విమోచనోద్యమాభివృద్ధిలో వివిధ ధోరణులు" అనే ఒకవ్యాసం సమర్పించారు ఆయన భారతదేశానికి రావడం ఇదివరలోపారి ఆయన హిందీ, ఉర్దూ భాషలు అర్థంచేసుకోగలరు ఇంగ్లీషు ధారాళంగా మాట్లాడగలరు ఢిల్లీలో భారతీయ పత్రికా విలేకరి శ్రీ ఒ పి మెహరోత్రా ఆయనతో జరిపిన ఇంటర్వ్యూలో ప్రొ॥ గూబర్ వెలిబుచ్చిన అభిప్రాయాలను ఈ దిగువ యిస్తున్నాం —సం॥

ఒక విషయంమాత్రం నేడు స్పష్టంగా కనబడుతోంది ప్రాచ్యదేశాలలో సోషలిస్టు సిద్ధాంతానికి ప్రజాదరణ హెచ్చుతోంది ప్రజలకు పెట్టుబడిదారీ విధానంకోసం పోరాడవలసిన అవసరతనైతే భవిష్యత్తు ఏమీ కనబడటంలేదు భారతదేశంలోను, ఇతర ఆసియాదేశాలలోను నేడు అమలు జరుపబడుతున్న సంస్కరణలు సోషలిజంకాదు కాని, అక్కడ ప్రభుత్వ రంగాన్ని వృద్ధిచేయడానికి సంస్కరణలను జాతీయం చేయడానికీ, భూసంస్కరణలు అమలు జరపడానికీ జరిగే ప్రయత్నాలు. సోషలిజాన్ని నిర్మించడానికి కావలసిన పరిస్థితులను కల్పించుకున్నాయి అని గూబర్ అంగీకరించారు

ఆగ్నేయ ఆసియాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాల జాతీయ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వ రంగం యొక్క పాత్రకుగురించి గూబర్ ఇలా అన్నారు, విదేశీ పెట్టుబడి దారులు జాతీయ పెట్టుబడి దారులూ కూడా ప్రభుత్వ రంగపు పెరుగుదలకు అడ్డుపడ్డానికే ప్రయత్నిస్తారు విదేశీ పెట్టుబడికున్న పెత్తనాన్ని కళ్లాలు పెట్టడం ద్వారా ప్రభుత్వ రంగపు పెరుగుదలకున్న ప్రమాదాన్ని తొలగించవచ్చు దేశీయ,విదేశీయ పెట్టుబడి దార్లు ఎన్ని అవరోధాలు కల్పించినా కూడ జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శాఖలలో ప్రభుత్వరంగం విజయం పొందగలదు.

పశ్చిమ రాజ్యాల సహాయం

అలీన దేశాలు పశ్చిమ రాజ్యాల నుండి అప్పులు తీసుకునే విషయంపై గూబర్ తమ అభిప్రాయాన్ని ఇలా తెల్పారు అలీన దేశాలకు ఎలాటి షరతులూ లేకుండా సోవియెట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలు యిచ్చే అప్పులు పశ్చిమ దేశాలనుంచి కూడా వారు ఏ షరతులు లేకుండా అప్పులు తెచ్చుకోవాలికి తోడ్పడు తున్నాయి కొత్తగా స్వాతంత్ర్య పొందిన దేశాలకు సోషలిస్టు దేశాలు సహాయం అవ్వడానికి ముందు సామ్రాజ్య వాద దేశాలేవి లేవ

(మిగతా రేవ పేజీలో)

సైనిక బలాలకు వెన్నెముక: సిగ్నల్సు దళం

జబల్‌పూర్ లోని భారత సిగ్నల్సుదళం శిక్షణ కేంద్రం అతి ప్రాచీనమైనది. ఆ కేంద్రం 1961 ఫిబ్రవరిలో స్వర్ణోత్సవాలు జరుపుకున్నది ఆ కేంద్రం కాలూకు అనేక చదరపు మైళ్ళ విస్తీర్ణంగల సువిశాల ప్రాంతంలో శిక్షణార్థులకు కాడుతో చేసిన నిచ్చెనలు ఎక్కడం, ముళ్ళ తీగెల కోరుకు దాటడం, బురద నేలలు దాటడం, చెట్లు ఎక్కడం, మొదలైన అనేక విషయాలలో శిక్షణ యిస్తారు. సిగ్నల్సు దళానికి శిక్షణ యిచ్చే కేంద్రాలు దేశంలో మూడువున్నాయి. రెండు జబల్‌పూర్‌లోనూ మూడవది పాంతిమేలోనూ వున్నాయి. కొత్తగా చేరనున్న వేలాది యువకులు వాటిలో శిక్షణ పొందుతున్నారు. జబల్‌పూర్ కేంద్రానికి రెండున్నర వేల చదరపు మైళ్ళ విస్తీర్ణంగల ప్రదేశంలో శిక్షణార్థులకు శిక్షణయిస్తున్నారు

సిగ్నల్సుదళం సైన్యానికి అయువుపట్టువంటిది యుద్ధసమయంలోసిగ్నల్సు దళంవారికి తొలి తాకిడి. అందరికంటె ముందు రంగంలో అడుగుపెట్ట, అందరికంటె ఆఖరుకు యుద్ధభూమినించి తిరిగి వస్తారు. యుద్ధరంగం సమాచారం చేరవాయకుండకి తెలియచేసి, ఆయుధ యిచ్చే ఉత్తర్వులు అందుట సంబంధించినవారికి అందచేయడంలో సిగ్నల్సుదళం ప్రముఖ పాత్ర వహిస్తుంది. సిగ్నల్సుదళం సంకేతాలరూపంలో పంపే సందేశాలను మీద వేలాదిపైనికుల ప్రాణాలు ఆధారపడి వుంటాయి, భారత సిగ్నల్సుదళానికి 52 ఏళ్ళచరిత్ర వున్నది. ఆ చరిత్ర అనేక సాహస గాథలు, త్యాగాలను తెలియచెప్పే కథలతో నిండివుంది.

సిగ్నల్సుదళంవారువదా మెలకువతో వ్యవహరించాలి క్షణం ఆలస్యంలేకుండా చకచకా వారుపనిచేయాలి సైన్యానికి ప్రాణప్రదమైన కమ్యూనికేషన్లు నిర్వహణ, అతివేగంతో పనిచేసే వైర్లెస్ యంత్రాలు. సంరక్షణ, సంకేతాల రూపంలో సందేశాలు పంపడం, యుద్ధరంగంలో టెలిఫోన్ల నిర్వహణ మొదలైన సున్నితమైన, గురుతరమైన బాధ్యతలను ఈ దళం నిర్వహించవల్సివున్నది

24 గంటలూ పని

సైన్యం ఉత్తుంగ హిమాలయప్రాంతంలోవున్నా, మండుటెండారి అయినగాజా ప్రాంతంలో వున్నా, సముద్రం మీద ప్రయాణంచేస్తున్నా, సమీపంలో ప్రయాణం చేస్తున్నా పరిమాణం తెలుసుకోడానికి వైర్లెస్ సర్వీసుఅత్యంత ముఖ్యం శాంతికాలంలో కూడ సిగ్నల్సు దళానికి చేతినిండా పని ఉంటుంది. జాదు తెరవెనుక 24 గంటలూ పనిచేస్తారు, సైనిక శాఖవారు చేసే ట్రాకు, ప్లానిక అభివృద్ధికార్యాలుకు వారు కమ్యూనికేషన్లు యివ్వాలి. దూర ప్రాంతాలకు దగ్గర ప్రాంతాలకూ వార్తలు పంపడం, స్వీకరించడం బాధ్యత కూడా వారిదే రహస్యంగా పంపే వార్తలకు ప్రత్యేక సాంకేతిక పద్ధతులున్నాయి

సిగ్నల్సు దళంలో చేర్చుకునే వారికి పై అన్ని విషయాలలోనూ తీవ్రమైన శిక్షణ యిస్తారు, పద్నాలుగున్నర, లేక పదిహేనున్నర సంవత్సరాల వయస్సుగల వారిని చేర్చుకుని విద్యాసంబంధమైన సైనిక సంబంధమైన శిక్షణ యిస్తారు శిక్షణకాలంలో వారికి భోజనం వసతి దుస్తులు ఉచితం కొంతతీరం కూడ యిస్తారు. రెండేళ్లన్నర కోర్సు పూర్తి చేసిన తర్వాత సిగ్నల్సు శిక్షణ కేంద్రానికి ఉన్నత శిక్షణ పొందుతారు.

పదిహేడు, ఇరవైఐదు సంవత్సరాల మధ్య వయస్సుగలవారు నేరుగా శిక్షణ కేంద్రంలో చేరవచ్చు. మెకానిక్కులు, ఆపరేటర్లుగా పైకి వెళ్ళడానికి విజ్ఞాన శాస్త్రం పాఠ్య విషయంలో మెట్రిక్యులేషను పరీక్షలో ఉత్తీర్ణులయి వుండాలి. వారికి కూడ ఉచిత దుస్తులు. భోజన వసతులతోపాటు కొంత భత్యం కూడ యిస్తారు

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా వారి శిక్షణ గడువు తగ్గించబడింది శిక్షణ పూర్తయిన తర్వాత వారు రేడియో మెకానిక్కులు, ఆపరేటర్లు, లైన్‌మన్ ఉద్యోగాలను స్వీకరిస్తారు వారు ఏ పదవిలోవున్నా 834 రోజులూ రాత్రింబవళ్ళు పని పొగవల్సిందే.

కాశ్మీర్‌పై మనకు చెకోస్లావేకియా మద్దతు

బ్రిటిష్ ప్రతినిధి పాక్ అనుకూల ప్రసంగానికి ఢిల్లీ అసమ్మతి ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (పి. టి. ఐ,)

కాశ్మీర్ సమస్యపై భద్రతామండలిలో ఇండియా పైఖరిని చెకోస్లావేకియా సమర్థించగలదని, ఇండియాకు ఆమోదయోగ్యంకాని ఏ తీర్మానానికైనాసరే వ్యతిరేకంగా వోటు చేయగలదని ఇక్కడ చెకోస్లావేకియా రాయబార కార్యాలయం నేడు ప్రకటించింది.

చెకోస్లావేకియాకు ఈయేడు భద్రతామండలిలో సభ్యత్వం ఉన్నది.

చెకోస్లావేకియా రాయబారిడాక్టర్ ఇవాన్ రోహాల్-ఇల్కిన్ భద్రతామండలి సమావేశానికి తొలిరోజున భారత విదేశాంగ కార్యాలయాన్ని సంప్రదించి ఇండియాకు తమ దేశం సంపూర్ణ మద్దతును గురించి ఇచ్చిన హామీని ఈ ప్రకటన ఉల్లేఖించినది.

సోవియెట్ ప్రభుత్వం ఇండియాకు సంపూర్ణంగా బలపరుస్తున్నట్టు ఇదివరకే ప్రకటించినది.

ఇది ఇలా ఉండగా భారత ప్రభుత్వం ఐక్యరాజ్య సమితిలో వస్తున్న కాశ్మీర్ పరిణామాలు గురించి నిరంతరం తమ పరిస్థితిని వర్ణంతో సంప్రదింపులు సాగిస్తూనే ఉన్నది.

బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ భద్రతామండలిలో పాకిస్తానుకు అనుకూలంగా చేసిన ప్రసంగాన్నిగురించి భారత ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తంచేసినది.

పోర్టుఫోలియోలేనిమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ఇండియాలోని భారత హైకమిషనర్ సర్ పాల్ గోర్‌టూత్‌ను పిలిపించి భారతదేశపు అసమ్మతిని అయనకు తెలియచేశారు అటు లండన్‌లో భారత హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ శాండ్స్‌ను కలుసుకొని భారత ప్రభుత్వం అభిప్రాయాన్ని తెలియపరిచారు.

పశ్చిమ జర్మనీ అధ్యక్షుని దక్షిణ అమెరికా దేశాల పర్యటన

బాంటియాగో, ఫిబ్రవరి 14 (ఎ. పి)

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ హెన్రిచ్ లూబ్కే ఏప్రిల్ 29వ తేదీనుండి వాలుగురోజులపాటు చిలీలో పర్యటన జరుపుతారు వెరు అర్జెంటైనా బ్రెజిల్ దేశాలనుకూడా సందర్శిస్తారు.

అదనపు శిస్తు విధింపు పర్యావసానాలు

(నిన్నటి సంచిక తరువాయి)

ఇక పంచవర్ష ప్రణాళికల వంగడి మన రాష్ట్రం వ్యవసాయరాష్ట్రంకాబట్టి మన ప్రణాళికలుకూడా వ్యవసాయ కార్యక్రమాల ప్రాధాన్యం కలిగి ఉంటాయి చట్టాన్ని వ్యతిరేకించి సత్యాగ్రహం చేస్తామని బెదరిస్తున్న వారు కూడా ప్రణాళికలు రైతుల ప్రయోజనం కోసం కాదని మనస్ఫూర్తిగా వాదించలేదు అలా వాదించే వారికి యీ క్రింద పేర్కొన్న విషయాలే సమాధానం, రెండో పంచవర్ష ప్రణాళికలో జరిగిన మొత్తం ఖర్చు రు. 18,501 లక్షలు, ఇందులో రైతులకే అధిక ప్రయోజనంగల నీటిపారుదల పథకాలకు రు 5743 లక్షలు, వ్యవసాయ పథకాలకు రు: 3737లక్షలు ఖర్చు జరిగింది అంటే యీ రెండింటికలిపి ప్రణాళిక మొత్తంలో పగానికి పైగా ఖర్చయింది. అలాగే పరిశ్రమలనుమూడోపంచవర్షప్రణాళికమొత్తం రు 31266 లక్షలలో సమాజాభివృద్ధి, సహకార కార్యక్రమాలతో సహా వ్యవసాయ పథకాలకు రు. 7984 లక్షలు నీటిపారుదల, వరద నివారణ పథకాలకు రు 7533 లక్షలు ఖర్చు అయింది ఈ రెంటికి కలిపి మొత్తంలో రు 49.6 శాతం కేటాయించబడింది.

మైనర్ ఇరిగేషన్ పథకాలుకూడా రైతుకు నేరుగా ప్రయోజనం కలుగజేస్తాయి. చెరువులు కాలువలు బాగుచేయించడం, రివిన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యావగల, గండ్లుపడిన చెరువులు మరమ్మతుచేయడం, సంపింగ్ పథకాలు, వరద కట్టల నిర్మాణం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, నీటిపారుదల వసతుల కోసం ఆయిల్ ఇంజన్లు విద్యుచ్ఛక్తితో నడిచే మోటారు పంపులు నెలకొల్పడం, కొత్తగా బావుల త్రవ్వకం, పాతబావులు బాగుచేయించడం, బోరింగ్ బావులు, గొట్టపు బావులు, బావుల పల్చిడీ పథకాలు, ఫిల్టర్ పాయింట్లు మొదలగునవన్నీ రైతులకు అత్యంత ఉపయోగకరమైన కార్యక్రమాలు, రెండో పంచవర్ష ప్రణాళికాకాలంలో మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకోసం రు. 811 47 లక్షలు ఖర్చు జరిగింది. మూడో ప్రణాళికలో దీనికై రు. 2826 లక్షలు కేటాయింపు జరిగింది. ఖర్చు వివరాలు దిగువ పేర్కొన్న పట్టికద్వారా తెలుసుకోవచ్చు.

కొత్తబావులకు పల్చిడీ పథకాలు పంచాయతీ సమితులద్వారా రైతులకు అందింపబడిన మొత్తాలు.

	రు. లక్షలలో	రు. లక్షలలో
1. రెండో ప్రణాళికలో ఖర్చు	811 47	218.37
2 మూడో ప్రణాళిక కేటాయింపు	2826 00	447.00
ఏ 1961-62 ఖర్చు.	223 89	44.57
బి. 1962-63 ఖర్చు.	451.87	114 00
సి. 1963-64 కేటాయింపు	700 00	125 00
డి 1964-65 పంచవర్షరానికి	650.00	125.00

అదే విధంగా తక్కావి ఋణాలు కూడా రైతులకు చాలా ప్రయోజనకారులు, వీటిద్వారా రైతులు ట్రాక్టర్లు ఆయిల్ ఇంజన్లు, రసాయనిక ఎరువులు మొదలగు ఆధునిక వ్యవసాయ ప్రక్రియలను అమలుపరచి వ్యవసాయాన్ని అభివృద్ధి పరచుకోవడానికి అవకాశంఉంటుంది రెండో ప్రణాళికాకాలంలో రివిన్యూ, వ్యవసాయ శాఖల తక్కావి ఋణాల పద్దులక్రింద రు. 1456 76 లక్షలు ఋణాలు మంజూరు చేయబడినవి మూడో ప్రణాళికలో 1961-62, 1962-63 సం॥ల్లో రివిన్యూ ఋణాలక్రింద రు 351 96 లక్షలు, వ్యవసాయశాఖ ఋణాలక్రింద రు. 498 33 లక్షలు ఖర్చు జరిగింది. వస్త్ర రక్షణ ప్రక్రియల ప్రదర్శన, వ్యవసాయ పరిశోధన, మేలు రకం విత్తనాలవలు మొదలగు కార్యక్రమాలక్రింద జరిగిన ఖర్చు కాక, పైన పేర్కొన్న మొత్తాలు ఋణాలుగా మంజూరుచేయబడినవి.

వ్యవసాయ కార్యక్రమాలు కాక, విద్య, వైద్యసేవ, ప్రజారోగ్యం, నీటి సప్లయి, పారిశుద్ధ్యం

దక్షిణ ధ్రువంవద్ద కొత్త పర్వత శ్రేణి

అమెరికా వైమానికులు కనుగొన్నట్టు ప్రకటన

వాషింగ్టన్ ఫిబ్రవరి 13

అమెరికా వౌకాదళానికి చెందిన వైమానికులు అంటార్కిటిక్ ఖండంలో ఒక పర్వత శ్రేణిని కనుగొన్నారు ఇది క్వీన్ మాడ్‌లాండ్ ప్రాంతంలో ఉన్నది ఇంతవరకు ఈ ప్రాంత రహస్యాలను కనుగొనుట జరగలేదు

ఈ పర్వత శ్రేణిని కనుగొన్న విషయాన్ని వౌకాదళం మంత్రి పాల్ హోమ్ విట్టు బుధవారం-నాడు వెల్లడిస్తూ ఈ పర్వతాలు 4000 మొదలు 8000 అడుగుల వరకు విస్తరించి ఉన్నవనీ, ఇవి కార్టిస్ శ్రేణిని అనుకొని ఉన్నవని చెప్పారు. కార్టిస్ పర్వత శ్రేణి పశ్చిమాన 80 మొదలు 100 మైళ్ళదాకా వ్యాపించి ఉన్నది

ప్రస్తుతం దక్షిణ కొసన ఉన్న ఈ ఖండంలో ఇంతవరకు తెలియని విషయాలను మ్యాపులలోకి ఎక్కించటానికి శాస్త్రజ్ఞులకు ఈ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని చెప్పారాయన

వౌకాదళానికి చెందిన విమానం ఒకటి ఈ పర్వత శ్రేణి శాలూకు ఎత్తయిన శిఖరం పైగా ఎగురుతూ ఉక్కు గొట్టానికి కట్టబడిన అమెరికన్ పతాకాన్ని దానిపైకి వదలింది అగొట్టాలు, రెండూ పెకి ఉండేటట్టుగా మంచులో కలుపుకు దిగబడింది. ఆ సందేశంలో "ఇది చదివిన వారికి అభివందనాలు" అని ఉన్నది ఈ పర్వత శ్రేణి ఆవిష్కరణ శాస్త్రజ్ఞులకు చివరకూడా ఆ సందేశంలో ఉన్నవి

తపాల బిళ్ళలప్రదర్శనం మద్రాస్‌లో ఏర్పాటు

మద్రాస్ ఫిబ్రవరి 14

మద్రాసులోని అమెరికా సమాచార గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఇండియా-అమెరికా తపాలా బిళ్ళల ప్రదర్శనకు మద్రాసు ముఖ్యమంత్రి ఎం. భక్తవత్సలం ప్రారంభోత్సవం చేస్తూ ఈ ప్రదర్శనను లిక్విడ్ వర్ధతి రోజున ప్రారంభించటం సముచితంగా ఉన్నదన్నారు.

దక్షిణ భారతదేశంలో అమెరికన్ కాన్సుల్ జనరల్ జాక్టర్ అల్బర్ట్ బి ఫ్రాంక్లిన్ అధ్యక్షత వహించారు

ముఖ్యమంత్రి భక్తవత్సలం తమ ప్రసంగంలో ఇటువంటి ప్రదర్శనలు ప్రపంచ సమైక్యతాభావాన్ని పెంపొందిచగలదన్నారు. కాను గత జూన్‌లో అమెరికా వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలు తపాలాశాఖ వారు భారతదేశపు తపాలా బిళ్ళలపట చూపుతున్న గొప్ప ఆసక్తిని గమనించే అవకాశం లభించిందనీ అన్నారాయన, తనకు అమెరికాలో "ఆకటి మంచి విముక్తి"పథకం సందర్భంలో పెద్ద తపాలబిళ్ళల సంచిక బహూకరించబడిందని చెప్పారాయన.

ఇంత చక్కని ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసినందుకు దక్షిణ భారత తపాల బిళ్ళల పేరణదారుల సంఘం వారిని ముఖ్యమంత్రి అభినందించారు.

ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్టు తపాల బిళ్ళల పేరణాభిమాని అనీ, ఆయన మీద దీని ప్రభావం ముఖ్యంగా పక్షవాతం నుంచి కోలుకున్న రోజుల్లో ఈ పథకం ఎట్లా ఉపకరించిందో డాక్టర్ ఫ్రాంక్లిన్ వివరించారు ఈ మహోపాయకరమైన నీటి ద్వారా చరిత్ర భూగోళాలు అవగాహన చేసుకొన్నారాయన

శ్రీమతి ఎలీనార్ రూజ్వెల్టు సమితి తపాల బిళ్ళల విషయంలో ఎంతో శ్రద్ధ చూపుతు దేవానీ ఈబాడు అనే కథలు అమె చిత్రంలోనే తపాల బిళ్ళలు విడుదల అయినవి చెప్పారాయన ఈ ఉత్సవం సందర్భంలో విడుదల చేసిన తొలిరోజు కవరుమీద ఆమె చిత్రం ఉన్నది.

అమెరికాలో మే 29వ తారీకు జాన్ ఎఫ్. కెనెడీ స్మారక తపాలబిళ్ళ విడుదల కానున్నట్లు డాక్టర్ ఫ్రాంక్లిన్ చెప్పారు

అంతకుముందు ఈ సభ ఘాధ్యక్షుడు ఎస్ రామస్వామి స్వాగతోపన్యాసంలో ఈ ప్రదర్శన ఏర్పాటులో తోడ్పడిన అమెరికన్ అధికారులకు కృతజ్ఞత తెలిపారు శ్రీ వి ఎస్. శ్రీనివాసరావు వందన సమర్పణ గావించారు

ఈ ప్రదర్శనంలో భారత దేశ తపాల బిళ్ళలతో పాటు అమెరికా తపాల శాఖ వారి బిళ్ళలు, సమితి బిళ్ళలు, ప్రపంచ ఆరోగ్య సంస్థవారి బిళ్ళలు, కార్లిస్లిస్ట్రెయిట్ తపాల బిళ్ళల మ్యూజియం నుంచి తెచ్చిన కొన్నిటిని పెట్టారు. "తపాల బిళ్ళల ద్వారా దేశ చరిత్ర" అనే పేరున అమెరికా సమాచారశాఖ్యాలయం వారొక ప్రదర్శనాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు.

ఇండియా తపాల శాఖవారు తొలి రోజు కవర్లమీద "ఇండో అమెరికన్ స్టాంప్ ఎగ్జిబిషన్ 1964" అనే మద్రాసు ఇన్సిడెంటుకి ఏర్పాటు చేశారు

ఈ ప్రదర్శనకు సందేశాలు పంపిన వారిలో రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి అమెరికా రాయబారి బోల్టు ప్రభృతులు కలరు

చిల్లకూరులో ప్రాథమిక పాఠశాల భవనప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

గూడూరు, ఫిబ్రవరి 14

గూడూరుకు 2 మైళ్ళదూరాన వున్న చిల్లకూరు గ్రామంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి కావలిమండలి అధ్యక్షుడు శ్రీ పేర్లేటి వెంకటకృష్ణారెడ్డి యారెల 7వ ప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు గూడూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. భవన నిర్మాణానికి అయినఖర్చులో రు 6 వేలు భూమి విరాళమిచ్చిన శ్రీ బత్తి, కొండారెడ్డి (చిల్లకూరు)ని అభినందించారు మిగతా మూడు వేల రూపాయలను పంచాయతీసమితి భరించింది శ్రీయుతులు పి కృష్ణారెడ్డి బి. డి. ఓ శ్రీ ఆర్. రఘురామయ్య సభలో ప్రసంగించారు. స్కూలు విద్యార్థులకు తినుబండారాలను బహూకరించారు సభ ప్రారంభంలో శ్రీ వి రామచంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యె. రాజత్వం కృతజ్ఞతాభివందనం చేశారు.

గుంటూరులో హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు ఫిబ్రవరి 14

స్థానిక మార్కెట్ గురవయ్య హైస్కూలులో ఈ నెల 8వ జరిగిన హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవానికి దక్షిణ భారత హిందీ ప్రచారసభ కార్యాధ్యక్షులు శ్రీ డి. శ్రీనివాసయ్య గారి అధ్యక్షత వహించారు పట్టణ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు శ్రీ గుడివాడ పుల్లారావు అతిథులకు విశిష్టులకు స్వాగతం చెప్పారు

శ్రీ పొట్లూరి నాగభూషణం అతిథులను సభికులకు పరిచయం చేశారు పట్టణ హిందీ ప్రేమి మండలి పరపున శ్రీ దాసరి కోటేశ్వరరావు శ్రీ డి శ్రీనివాస అయ్యగారి, శ్రీ శ్రీ పాటి సత్యనారాయణ మూర్తి శ్రీ ఎస్ ఆర్ శాస్త్రి గారలకు సన్మాన పత్రాలను సమర్పించారు మండలి కార్యదర్శి శ్రీ చన్నావజుల లక్ష్మీనరసిం హమూర్తి సంస్థ ద్వారా జరుగుతున్న కృషిని సమీక్షించారు.

హిందీ ప్రచారసభ కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్ శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు, గుంటూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీ మద్ది ప్రహ్లాద సదర్శనం హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు హిందీ యోగ్యతా పత్రాలను బహూకరించారు మండలి సహాయ కార్యదర్శి శ్రీ ఉన్నత పేతుమాధవరావు వందన సమర్పణ చేశారు.

కల్లోల ప్రాంతాలలో భారత దౌత్యాధికారి పర్యటనకు పాక్ అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (పి టి ఐ)

ఇటీవల సంభవించిన మత కల్లోలాలు జరిగిన ప్రాంతాలలో అల్పసంఖ్యాక వర్గాలకోసం ఏర్పాటు చేసిన శరణార్థుల శిబిరాలను మత కల్లోలాలకు గురియైన ప్రాంతాలను సందర్శించడానికి ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్‌కు, పాకిస్తాన్ అనుమతి నిరాకరించింది

ఢాకాలోని డిప్యూటీ హైకమిషనర్ శ్రీ పాకిస్తాన్ ప్రధాన కార్యదర్శిని నిన్న కలుసుకున్నారని కాని ప్రధాన కార్యదర్శి ఆయనకు అనుమతి నిమ్మ జూరు చేయలేక పోయారని విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు.

సబ్సిడీబావుల త్రవ్వకం మరమ్మతులు

వచ్చే నెల 21లోగా పూర్తిచేయాలని శ్రీ జిన్నపల్లా రెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు బాద్, ఫిబ్రవరి 14

శాసనసభ్యుడు శ్రీ జిన్నపల్లా రెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు "ఆహార పంటల అదనోత్పత్తి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీబావుల పథకాన్ని అమలుపరచి ఉపకరణ్రద బావుల త్రవ్వకం వాటి మరమ్మతులకొరకు రైతులకు సబ్సిడీలను మంజూరు చేసిందని అయితే సబ్సిడీ మొత్తాల విషయంలో నిర్లక్ష్యం చేశారు వ్యవసాయ తక్కువ పరతులకుగురి చిన రైతులకు బాకీ అభివృద్ధిశాఖవారు గాని రెవెన్యూ అధికారులు గాని స్పష్టంగా తెలుపలేదు రెండు సంవత్సరాల వ్యవధిలో అస్పష్టంగా సబ్సిడీలు తీసుకొన్న రైతులకు బావుల త్రవ్వకం వాటి మరమ్మతుల విషయంలో ఏలాటి హెచ్చరికలుగాని సలహాలుగాని యివ్వలేదు. రెండేళ్లు గడచిన తర్వాత బావులు త్రవ్వక రైతులవద్ద వాయిపోదివ సబ్సిడీ మొత్తాలను తిరిగి వసూలు చేసుకోవడం జరుగుతుందని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులను జారీ చేసింది

తెలంగాణాలో బావుల త్రవ్వకం వాటి మరమ్మతులు పూర్తి చేయని రైతులు ఈ నోటీసులను అందుకొని అందోళన చెందుతున్నారు. ఈ నోటీసుల దృష్ట్యా రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురి కావాదన్న విషయ పరిస్థితి దృష్టిని తీసుకువడం జరిగింది.

1959-60; 1960 61లలో మంజూరైన సబ్సిడీ బావుల త్రవ్వకం మరమ్మతులు వచ్చే నెల 22వ తేదీలోగా పూర్తి యయ్యేటట్టు వ్యవధి యిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది, ఈ అవకాశాన్ని విరివిగా వినియోగించుకోవలసిందిని రైతులను కోరుచున్నాను".

సమష్టిగా అమెరికా, రష్యాల రోదసీ ప్రయోగ కార్యక్రమం

కేప్ కెనెడీ ఫిబ్రవరి 14

అమెరికా సోవియట్ యూనియన్ కలసి ఉమ్మడిగా అరుదైన తలపెట్టిన అంతరిక్ష ప్రయోగాలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి ఈ తొలి ప్రయోగాలను అమెరికన్ రెండవ ఎలక్ట్రోన్ తో చేస్తారు

అమెరికా జాతీయ విమాన అంతరిక్ష విషయాల సంస్థ (నాసా) అధిపతి జేమ్స్ వెబ్ మంగళవారం ఫిబ్రవరి 11 నాడు ఈ విషయ వెల్లడిస్తూ, అమెరికా కాలిఫోర్నియా నుంచి జనవరి 28వ ప్రయోగించబడిన పెద్దగాలి ప్రతిఫలక గాలి గుమ్మటం ఉపగ్రహం ద్వారా సందేశాలను ధ్వని సంకేతాలను ప్రసారం చేసే కార్యక్రమం వివరాలు తయారు చేస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రయోగాలు మాస్కో జోడెల్ బ్యాంకు (ఇంగ్లండు) మధ్య జరుగుతూ అమెరికాకు మామూలు కేబుల్ ద్వారా రిలే చేయబడతాయి నెల నెలా జరుపబడుతున్న పిలేభరుల గోష్ఠిలో మొదటిదానిలో మాట్లాడుతూ శ్రీ వెబ్ ఇట్లా చెప్పారు.

గత సంవత్సరంలో అమెరికా జాగ్రఫీ అంతరిక్ష శాస్త్ర వ్యయపుపద్దు, కొంత తగ్గి చివర్నటికి అనుకొన్న ప్రకారం ఈ సంవత్సరం చివరికి చంద్రగోళ మీద మానవులను దింపే లక్ష్యాన్ని సాధించే అవకాశ వున్నది

అరవ రేంజర్ ఉపగ్రహం చంద్రుని ఫోటోలు తీయటంలో విఫలం కావటానికి, ప్రయోగపు తరం కొద్దిపనిటికే దాని చెలివిజన్ కెమెరాలు శక్తి మతమైన విద్యుత్ వలయంపాడుచేసి ఉండడం కారణం కావచ్చును అంటే ఒక పరికరం నుంచి బలమైన విద్యుద్ఘాత వచ్చి మరొక పరికరంమీద పనిచేస్తుంది

—ఇక్కడ రేంజర్ ఉపగ్రహాలలో కెమెరాలు పెట్టి పంపే ప్రయోగం ఈ నెల చివరలో గాక వచ్చేనెల చివరదాకా జాయిదా పడవచ్చును ఎందుకంటే అరవ రేంజర్ వైఫల్యానికి కారణాలేమిటో ఖచ్చితంగా శాస్త్రజ్ఞులు ఊహించగా వాస్త్రజ్ఞులు ఊహిస్తారు.

అరవ రేంజర్ ప్రయోగానంతర రెండున్నర నిముషాలకే శక్తివంతమైన విద్యుద్వలయం కెమెరాలను పాడు చేసి ఉండవచ్చును, ఎందుకంటే, తరువాత ఎప్పుడో చెలివిజన్ కెమెరాలు పని చేస్తున్నాయి తీయను తెల్పుటానికి ఉద్దేశించిన ఒక పరికరం ఆకస్మికంగా అప్పుడే పని చేయ మొదలు పెట్టింది అని శ్రీ వెబ్ చెప్పారు ఇవి. ఉపగ్రహం చంద్రుని కాకే వరకు పనిచేయకుండా ఉండవలసిన పరికరం.

అన్యోన్యమౌకలోని విద్యుత్ సాధనాలన్నిటిని స్వల్పశక్తి విద్యుత్ శ్రేణిలో చేయ ఉంచటం జరిగిందనీ భూమికి సమీపాన దట్టమైన ఆయోనావరణ పొరగుండా వెళ్ళేటప్పుడు విద్యుత్ వలయాలు బలమైనవి పుట్టకుండా నివారించటానికి ఇట్లా చేశారని చెప్పారాయన అంతరిక్షంలో పూర్తిగా ఉండే ప్రదేశంలో ఈ పరికరాలు నిదుగా విద్యుత్తును పోనే ఏర్పాటు చేశారు

అరవ రేంజర్ వైఫల్యానికి సబబైన కారణం తెలియకపోవడం వల్ల మరొక ప్రయత్నం జరుగుతుందని శ్రీ వెబ్ చెప్పారు. ఈ పరిశీలనలు ప్రమాదానికి వీలు లేకుండా చేస్తారు

అమెరికన్ ప్రొఫెసర్ల బృందం ఈ నెల 17న నగరానికి రాక

హైదరాబాదు ఫిబ్రవరి 14

జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీకి చెందిన ముగ్గురు ప్రముఖ విద్యావేత్తలు మద్రాసు నుంచి ఫిబ్రవరి 17, సోమవారం హాయంగాలం హైదరాబాదు వస్తారు వీరు ఉస్మానియా, గాంధీ మెడికల్ కళాశాలలలో వైద్య విషయాలపై సమావేశాలు జరుపుతారు

వీరిలో డాక్టర్ ఎ ఎం హార్నే మెడిసన్‌లో ప్రొఫెసరు, డాక్టరు ఇ ఎన్ క్లాప్టు అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ పీడియాట్రిక్స్ డాక్టరు ఇవాన్ ఎల్ బెనెట్, జూనియర్, పాథాలజీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్, జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ, బాల్టిమోర్ (మేరీలాండ్).

వీరి పర్యటన భారతీయ వైద్య విజ్ఞాన వృద్ధి సంఘం ఆధ్వర్యాన జరుగుతున్నది అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ యు ఎస్ ఎ ఐ డి) ఈ పర్యటన ఏర్పాటు చేసింది.

ఈ వైద్య నిపుణులు ఫిబ్రవరి 18.19 తేదీలలో ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లతో కలసి ఆస్పత్రి వార్డులు తనిఖీ చేస్తారు ఉదయం విద్యార్థోపన్యాసాలు జరుపుతారు పాయంత్రాలు క్లినికల్ పాథాలజికల్ సమావేశాలు జరుపుతారు.

ఫిబ్రవరి 20, 21 తేదీలలో వీరు గాంధీ మెడికల్ కాలేజీలో ఆటువంటి కార్యక్రమాలనే నిర్వహిస్తారు

ఈ అమెరికన్ ప్రొఫెసర్లు మద్రాసులో ఉండగా అధునిక వైద్యవిద్య ఇండియన్ ఎసోసియేషన్ యొక్క కార్యక్రమాలపై సమావేశంలో పాల్గొన్నారు. ఇంకా మద్రాసు మెడికల్ కాలేజీలో మూడు క్లాస్లీ మెడికల్ కాలేజీలో మూడు క్లినికల్ సమావేశాలు జరిపారు.

డిపార్ట్‌మెంట్ బాషా పరీక్షలు

HYDERABAD, Feb. 14.

The following is the list of provisional numbers of the successful candidates who appeared for the Language Test Part 'A' written examination and Viva-Voce Parts B, C & D.

TELUGU

14522.
15702.
16458 467 468 469 477 486 490
492 494 507 513 571 578 588 610
637 646 663 666 668 682 689 696
701 724 733A 736 941A 944 946 947.
17011 012 018 032 039 045 046
047 054 180 193 202 214 216.

HINDI

14525 528 529 530 530A 532 533
535 536 538 539 541 543 545 547A
549 551 552 558 562 563 564 565A
567 568 571 572 573 574 576 578
579 581 582 583 584 585 586 589
590 591 596 597 598 599 600 608
610 612 613 614 617 618 621 622
623 624 627 629 630 631 632 633
634 637 638 643 644 649 650 653
654 658 659 660 662 663 665 666
667 670 672 678 682 686A 689.
15705 707 710 715 721 722 731
732 734 735 738 739 742 749 752
756 759 760 760A 765 769 772 775
776 777 778 782 783 784 789 791
792 794 798 806 809 811 812 813
821 822 835 846 854 855 864 867
869 880 881 882 883 884 885 887
888 889 891 892 894 895 897 898
899 901 905 907 908 910 912 916
917 918 921 922 924 926 927 929
930 931 935 936 937 938 940 943
944 947 948 950 952 953 954 956
961 963 972 973 976 978 985 987
988 992 995 996 997.
16001 04 05 06 07 10 11 13 14
16 20 21 22 28 31 44 47 50 50A 51
52 54 58 60 64 65 68 74 75 76 77
80 91 97.
16105 12 21 22 24 28 32 33 36
40 43 51 52 55 57 71 72 73 74 75
75A 78 79 80 87 93 97.
16202 04 05 20 32 33 34 35 36 40
41 43 44 49 51 56 57 61 63 64 67
76 77 83 84 88 89 93 96.
16310 11 18 24 25 28 34 38 43 45 48
54 58 61 67 68 70 75A 84 88 91 93
96.
16406 10 11 12 16 17 20 23.
16952 53 73 74 75 76 88 89 97.
17000 01 65 66 71 75 76 79 80.
17145 46 53 54 56 67 68 69 70 72.
13322.
15333.

URDU

16746 49 51.
17128.
17217.

'A' AND VIVA-VOCE PARTS B & C.

HINDI

14550 69.
14683.

TELUGU

16629.
17173.

HINDI "D" ONLY

14693 695 16426 427 17089.

TELUGU "D" ONLY

17216-A.

Third Class Language test Viva-Voce parts A, B, C, and D. Hindi.

14735 14735-A 14736 16819 16820 16821.

TELUGU

16825 827 830 832 833 836 837
838 842 843 844 847 848 849 851
852 853 854 856 858 860 861 862
865 866 867 868.
17136 137 138 139 143.

"Gujarathi": 16755.

Special Language test for Officers of the Education Department (Lower Standard).

Hindi: 16817 only.

Special Language test for Officers of the Education Department (Lower Standard).

Urdu: 17231 only.

మూలపడవ గ్రామంలో గ్రామ సహాయకుల శిక్షణకేంద్రం ఏర్పాటు

(ఆంధ్రభూమి విలేఖరి)

గూడూరు, ఫిబ్రవరి 14

కోట వంచాయతీసమితి పరిధిలోగల మూలపడవ గ్రామంలో వెలకొల్పిన ప్రాథమిక పాఠశాలకు శాసన సభ్యులు శ్రీ పసుపులేటి సిద్ధయ్యబాయుడు ఈ నెల 19న ప్రారంభోత్సవం చేశారు శ్రీయుతులు డి కుప్పారెడ్డి డాక్టర్ రామచంద్రారెడ్డి గ్రామంలో మంచినీటి సరఫరా పాకర్యంలేక స్థానికులు పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీ సిద్ధయ్యబాయుడు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు నెల్లూరుజిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్ చంద్రశేఖరరెడ్డి కోట పంచాయతీ సమితి అధ్యక్షులు ఎన్ శ్రీనివాసులురెడ్డి జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణ గూడూరులోని (హైవేస్) అసిస్టెంట్ ఇంజనీరు శ్రీ ఆర్ రఘుపతి రావు బాయుడు, ప్రభుత్వంతో చర్చించి మీరుట ఈ గ్రామ మంచినీటికొరతను పరిష్కరించడానికై ఇప్పుడున్న ఏర్పాట్లు స్థానే టాంక్ ను నిర్మించడ జరుగుతు దని శ్రీ సిద్ధయ్యబాయుడు తమను కలుసుకొన్న ప్రతినిధులకు తెలియచేశారు పల్లగాముల గ్రామానికి రెండు మైళ్ళ దూరాన వున్న మూల పడవ గ్రామంలో శ్రమదానంతో నిర్మించిన పేదరి మ్యాకులు భవనానికి వాకుడు హరిజన హాస్టళ్లు విద్యా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ వేదురుపల్లి బాలకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేసారు గ్రామంలో వెలకొల్పిన గ్రామ సహాయకుల శిక్షణ కేంద్రానికి శ్రీ పి సిద్ధయ్యబాయుడు ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు బాయుడు కోట పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పూరు కుమారస్వామిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె ఉదయ్య ఒ వి వెంకట్రాజు ఇ. వెంకోబయ్య యం మస్తానయ్య సభలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను వివరించారు శ్రీ పూరు కుమారస్వామి రెడ్డి, శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి, శ్రీ సమీపు లేటి సిద్ధయ్య బాయుడు, శ్రీ వేదురుపల్లి బాలకృష్ణారెడ్డి, శ్రీ ఎన్ చంద్రశేఖరరెడ్డి, బి. డి. ఓ యం యాదాద్రి వెల్లూరు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ వి సూర్యనారాయణ సభనుద్దేశించారు. కోట పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. వి ఆర్. గోపాలరెడ్డి వందన సమర్పణ చేసారు.

పరిశ్రమల స్థాపనకు నేపాల్ ఇండియా సహకారం కోరలేదు

లోక్ సభలో మనుభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 యు యన్ ఐ గత డిసెంబర్‌లో ఇండియాలో పర్యటించిన నేపాల్ పారిశ్రామిక పరిశీలక బృందం కొన్ని పారిశ్రామిక సంస్థలను ముఖ్యంగా లఘు పరిశ్రమల సంస్థలను సందర్శించినదని అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనుభాయ్‌షా నేడు లోక్ సభలో తెలియచేశారు

ఆ బృందం ప్రభుత్వంతో జరిపిన చర్చలలో, నేపాల్‌లో కొత్త పరిశ్రమల స్థాపనకు భారత పారిశ్రామిక వేత్తల సహకారం గురించి అభ్యర్థించలేదని ఆయన చెప్పారు.

నేపాల్‌లో కొత్త పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం భారత పారిశ్రామిక వేత్తల ప్రతినిధి వర్గం ఇటీవల నేపాల్ సందర్శించినదని శ్రీ మనుభాయ్‌షా చెప్పారు.

నేపాల్‌కు ఇండియా ఇంతవరకు ముఖ్యంగా ఉత్పత్తి వస్తువులను ఎగుమతి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

సహకార రెసుమిల్లుల ఇంజనీయర్లు, మేనేజర్ల గోష్ఠి

రాయ్‌పూర్, ఫిబ్రవరి 14 (పిటిఐ)

పాంద్ర వ్యవసాయ పథకం అమలులో ఉన్న జిల్లాలలోని సహకార రెసుమిల్లుల ఇంజనీర్లు, మేనేజర్ల గోష్ఠి నేడిక్కడ ప్రారంభమైనది. ఈ గోష్ఠి ఆరు రోజులు జరుగుతుంది దీనిలో మధ్య ప్రదేశ్ ఒరిస్సా మద్రాసు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.

మీ హస్తమే అంతా చెపుతుంది!

స్వామిజీతో సంప్రదించిన మీదట నికిందరాబాద్‌లో 10-2-96 మారేడుపల్లి నివాసస్థులు శ్రీ ఎమ్. ఆనందం బి ఎ ఎఫ్ పి ఎ (ఎమ్. ఎల్ పి) ఈ విధంగా వ్రాస్తున్నారు. "వాగుర్తులు తెలుపకుండా భవిష్యత్ విషయాలపై స్వామిజీతో చర్చించారు అయనఇచ్చిన సమాధానాలు వారు ఆశ్చర్యాన్ని కల్గించాయి. వారి హస్త సాముద్రిక శాస్త్ర విజ్ఞానం అమోఘమైనది."

శ్రీ స్వామీజీని గురువారాలు, శనివారాలు ఆదివారాలలో సంప్రదించండి. ఇతర రోజులయితే 85846 కి బదులు ఫోనుచేయండి. సమయాలు : 9 నుంచి 1.00 వరకు 4 నుంచి 7 వరకు. చిరునామా; 8-4-491 బర్కత్‌పుర, లింగంపల్లి, కాప్రి రోడ్స్.

వాడికొండలో జిల్లాస్కౌట్స్ గైడ్స్ శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 14

ఇటీవల వాడికొండలో జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్సు శిక్షణ శిబిర కేంద్రమునకు జిల్లాకలెక్టరు శ్రీ వి శ్రీనివాసాచారి ప్రారంభోత్సవ చేశారు. డాక్టర్ కె. బి విలియమ్స్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ యస్ వి వి హైస్కూలుమండి స్కౌటు శిక్షణశిబిరమునకుతీసుకోగలిగినందుగావలసిన స్థానిక పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ గొగినేని కనకయ్య స్వాగతం చెప్పారు శ్రీ జి రంగారావు పతాకావిష్కరణ జరిపారు. జాబులు పంపించిన కాయగూరలు, పల, పుష్ప ప్రదర్శన జరిగినది. జిల్లా విద్యాధికారి శ్రీ పి. కరభాచారి శ్రీ పుష్పాడ మృత్యుంజయరావు డాక్టర్ పి వీరయ్య చౌదరి కొమ్మాలగడ్డ అప్పారావు ప్రసంగించారు. శ్రీ గుడిపాడ పుల్లారావు వందన సమర్పణ చేశారు.

'బోర్నియో సరిహద్దులలో యుద్ధం ప్రారంభమైతే తీవ్ర పరిణామాలు తథ్యం'

రాబర్ట్ కెన్నెడీ హెచ్చరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (రాయిటర్)

ఇండోనేషియా, మలేసియాలమధ్య కలహ పై సంఘర్షణ జరిగే పక్షంలో తీవ్రమైన యుద్ధంగా పరిణమించడానికి అది దారి తీస్తుందనీ, అమెరికాతో సహా పెక్కు రాజ్యాలు దానిలో చిక్కుకుటాయనీ అమెరికా అటార్నీజనరల్ రాబర్ట్ కెన్నెడీ గత రాత్రి హెచ్చరించారు.

వియత్నామ్‌లో జరుగుతున్న సంఘర్షణ భారీ యెత్తున జరిగే యుద్ధమేనని, ఇండోనేషియా మలేసియాలమధ్య యుద్ధం సంభవిస్తే ఇప్పుడు వియత్నామ్‌లో జరిగే దానికన్న ఘోరంగా పరిణమించగలదని తాను అభిప్రాయ పడుతున్నట్టు టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఇండోనేషియా, మలేసియా పరిహద్దులలో యుద్ధాన్ని విరమింప చేయడానికి గత నెలలో ఆయన కృషి చేసి పాల్గొనిన విషయం పాఠకులకు విదితమే.

మలేసియా, ఇండోనేషియాలమధ్య యుద్ధ జ్వాలలు తిరిగి ప్రజ్వలించడం జరిగితే తీవ్రమైన యుద్ధానికి అది ఎట్లా దారి తీస్తుందని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు.

"ఆ యుద్ధాన్ని బోర్నియో మాత్రమే పరిమితం చేసి ఉంచడం కష్టమని. జాతీయ విమోచన యుద్ధజ్వాలలు మలేసియాకు వ్యాపిస్తాయి. ఆ మీదట మలేసియా, బ్రిటిష్ సేనలేకాక ఇతర దేశాల సేనలు కూడా దానిలో ప్రవేశించడం సమంజసం కాగా ఉన్నది బహుశా ఆ విధంగా జరగవచ్చుకూడా."

మెట్‌పల్లిలో శాఖాగ్రంథాలయ భవన శంకుస్థాపన

మెట్‌పల్లి, ఫిబ్రవరి 14

మెట్‌పల్లిలో నిర్మించ పంకల్పించిన జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ శాఖా గ్రంథాలయ భవనానికి భారత్ సేవక్ సమాజ్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు ఈ నెల 7 న శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ యుతులు డి. హనుమంతరావు. దొంతుల శంకరయ్యదేవూరి రాజయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణరావు శ్రీ ప్రభాకర్, శ్రీ రాధాకృష్ణన్ ప్రభృతులు ప్రసంగించారు.

లింగన్నపేట మాధ్యమిక పాఠశాలలో విద్యార్థుల స్వయంపరిపాలనా దినోత్సవం

సిర్సిల్ల, ఫిబ్రవరి 14

లింగన్నపేటలోని జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల విద్యార్థులు పాఠశాలలో ఈ నెల 10వ స్వయపరిపాలనా దినోత్సవాన్ని జరిపారు ఈ సందర్భంలో 8వ తరగతి విద్యార్థులు యం. నర్సయ్య మోహన్ రావు మ్యాకులు పర్యవేక్షకోపాధ్యాయుడు పూర్ణ విధులను నిర్వహించి సర్వవేక్షకులను ఆశ్చర్యపరిచారు.

పాయంత్రం జరిగినసభలో పురప్రముఖులు విద్యార్థుల శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. చేటి విద్యార్థులు, రేపటి పౌరులు అన్న అంశంపై స్కూలు హెడ్మాస్టరు శ్రీ టి సత్తయ్య తదితర ఉపాధ్యాయులుఉపన్యసించారు.

రాజమండ్రిలో మండల కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు

రాజమండ్రి ఫిబ్రవరి 18 (పి టి ఐ)

శ్రీయుతులు జి.గోపాల రెడ్డి, వై కృష్ణమూర్తి, ఆర

బొకారో ఉక్కుకర్మాగార నిర్మాణం పట్ల పెక్కు దేశాల "ఆసక్తి"

నిర్దిష్టమైన ప్రతిపాదనలు మాత్రం అందలేదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 4 (పి టి ఐ)

బొకారో ఉక్కు కర్మాగారం విషయంలో "పెక్కు దేశాలు అత్యంత ఆసక్తిని" వ్యక్తపరిచినట్టు కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభలో ప్రకటించారు.

శ్రీయుతులు హేమ్‌బారువా ఆర్. వి. వాడే ప్రభృతుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ, బెల్జియం, జపాన్, అమెరికా, చెకోస్లవేకియా, మరికొన్ని దేశాలు బొకారో ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయంలో ఆసక్తిని కనబరిచినట్టు శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

రష్యాకూడా ఆసక్తిని కనబరిచిందా అని ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పలేదు.

కర్మాగార నిర్మాణంలో సహకరించే నిమిత్తం పైన పేర్కొన్న దేశాలలో ఏదీ నిర్దుష్టమైన ప్రతిపాదనలను పంపలేదనీ కేవలం ఆసక్తి మాత్రమే వ్యక్తం చేశారనీ ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి పలానా చానులుగా నియమితులైన ప్రక్రియలేమీ పంపక ముట్టలేదు. సమగ్ర విషయం నిర్ణయం కాలేదనీ, సమాలోచనలు జరుగుతున్నాయనీ ఆయన వివరించారు.

1967-68 నాటికి బొకారో కర్మాగారం ప్రథమదశ నిర్మాణాన్ని ముగిస్తామన్నదే ఇప్పటికీ ప్రభుత్వ సంకల్పమని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

పెనుగంచిప్రోలులో అగ్ని ప్రమాదం

(ఆంధ్రభూమి విలేకరి)

జగ్గయ్యపేట ఫిబ్రవరి 14

ఇక్కడికి 10 మైళ్ల దూరాన వున్న పెనుగంచిప్రోలులో ఈ నెల 10 తేదీ మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదం వల్ల 27 పూరిండ్లు కొన్ని పందిరిలో వున్న పొగాకు కట్టలు 2 గడ్డి వాములు దగ్ధమయ్యాయి అగ్నిప్రమాదం జరిగినట్టు వార్త అందగానే జగ్గయ్యపేటలోని అగ్నిమాపక దళాధికారి శ్రీ పి శె పాండురంగారావు పిల్బంది సామగ్రితో ప్రమాదం వాటిల్లిన స్థలానికి వెళ్లి మంటలను ఆర్పివేసారు. ప్రమాదంలో సుమారు రూ.15 వేలు విలువచేయగ ఆస్తి దగ్ధమైనదని సుమారు రూ 9500 విలువగల ఆస్తి దెబ్బతిన్నదని తెలుస్తున్నది.

నెహ్రూకు పోప్‌పాల్ అభినందనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి.టి.ఐ.)

బొంబాయి ఆర్చిబిషప్ కార్డినల్ గ్రేషియస్ విన్న హాయంత్రం ఇక్కడ ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆయన ఆరోగ్యం గురించి పలామర్శించి పోప్ పాల్ వ్యక్తిగా ప్రకటిస్తే తేలుకు ఆయన పంపిన మూడు పత్రాలను ప్రధానికి అందచేశారు.

ఇటీవల నగరంలో జరిగిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలో స్టాలును ఉత్తమంగా అలంకరించినందుకూ, వస్తువులను ప్రదర్శించినందుకు గాను అటామిక్ ఎనర్జీ మినిస్టరీ వారికి లభించిన రెండు ప్రథమ బహుమతులను సంస్థ ప్రతినిధి శ్రీ ఆర్. ఎస్ నికి దర్కు శ్రీమతి భాగీరథమ్మ వంటివరెడ్డి ప్రదానం చేస్తున్నప్పటి దృశ్యం

అలీన రాజ్యాల రాయబారుల స్థాయిసమావేశం వచ్చేనెల కొలంబోలో ఏర్పాటు

కైరో ఫిబ్రవరి 14 (ఎ.ఎఫ్ పి)

అలీనరాజ్యాల ద్వితీయ శిఖరాగ్ర సభ ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేసేనిమిత్తం రాయబారుల స్థాయి సమావేశం వచ్చే నెలారంభంలో కొలంబోలో జరగనున్నట్టు అక్కడి అరబ్ రిపబ్లిక్ అధికారులు నేడు ఇక్కడ ప్రకటించారు.

రాయబారుల స్థాయి సమావేశం కైరోలో జరుగుతుందని జనవరి తో సంప్రదించిన మీదట భారత విదేశాంగశాఖ సహమంత్రి శ్రీ దినేశ్ సింగ్ ఇటీవల ఇక్కడ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే

కైరో, జెల్ గ్రేడ్‌లలో తాను జరిపిన చర్చలపై శ్రీమతి సిరిమావో సంప్రదించిన మీదట భారత విదేశాంగశాఖ సహమంత్రి శ్రీ దినేశ్ సింగ్ ఇటీవల ఇక్కడ ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే

కైరో, జెల్ గ్రేడ్‌లలో తాను జరిపిన చర్చలపై శ్రీమతి సిరిమావో బండారునాయకేకు నివేదిక విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి ఎల్.పి పెరేరా సమగ్ర నివేదిక పంపినట్టు తుజిప్ అధికారులు తెలిపారు ఆమె సమాధానం కోసం నిరీక్షిస్తున్నట్టు కూడా వారు తెలిపారు

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీ సాబిరీ కూడా పెరేకే విన్న చర్చలు జరిపారు

శిఖరాగ్ర సభ ఎక్కడ, ఎప్పుడు ఏర్పాటు చేయవలసినదీ ఇంకా నిర్ణయం కాలేదని అధికారులు అన్నారు.

ఆగ్నేయాసియాపై హ్యూమ్, జాన్సన్‌ల ఏకాభిప్రాయం

వాషింగ్టన్, ఫిబ్రవరి 14 (రాయిటర్)

ఆగ్నేయాసియా పరిస్థితిపై తామూ జాన్సన్ ఉభయులూ పూర్తిగా ఏకాభిప్రాయానికి వచ్చినట్టు బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్ అన్నారు.

జాన్సన్‌తో చర్చలు జరిపిన అనంతరం పత్రికా విలేకరులు గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు: "అమెరికా, బ్రిటన్‌ల విధానాలు విభేదిస్తున్న ప్రమాదం ఏమైనా ఉండే ఎడంలో రాబర్ట్ కెన్నెడీ లండన్ రావడంతో ఆపరిస్థితిలోనికిపోవడం ఆరంభమైనది"

వాషింగ్టన్‌లో తమ చర్చలు బాగా సాగాయనీ, ప్రయోజనకరంగా ఉన్నాయనీఆయన అన్నట్టు ఎ ఎఫ్. పి విలేకరి వ్రాస్తున్నారు ఇరుదేశాల విధానాలలో సామరస్య సాధనకు ఈ చర్చలు తోడ్పడ్డాయని కూడా ఆయన అన్నారు

క్యూబాతో వ్యాపారం జరపడంపట్ల అమెరికా పైఖరిని తాము అర్థం చేసుకున్నామని ఆయన అన్నారు విభిన్న రాజకీయ విశ్వాసాల కారణంగా వివిధ రాజ్యాల వివక్షత చూపరాదనే ప్రాథమిక సిద్ధాంతమే బ్రిటిష్ పైఖరికి ప్రాతిపదిక అని హ్యూమ్ అన్నారు.

క్యూబాతో బ్రిటన్ కు ఎప్పుడూ వాణిజ్యసంబంధాలు ఉన్నాయనీ అయితే అయుధాలను కానీ అయుధ సహాయం కానీ ఆ దేశానికి అందజేయాలనే సంకల్పం లేదని ఆయన అన్నారు.

సైప్రస్ పరిస్థితి

టర్కీ నాటో కూటమికి సర్వదిన ప్రమాద పరిస్థితి దృష్టిలో ఉంచుకొనే సైప్రస్ పట్ల బ్రిటన్ తన పైఖరిని రూపొందించుకొన్నదని ఆయనఅన్నారు సైప్రస్‌లో బ్రిటిష్ దళాలను సర్వాటు చేయడం గ్రీక్, టర్కీ జాతీయులకు ఆమోదయోగ్యం కాకపోతే బ్రిటన్ తన పైఖరిమార్చుకోగలదని ఆయనఅన్నారు

సైప్రస్‌లోని గ్రీక్, టర్కీ జాతీయుల మధ్య అంతర్యుద్ధం అరంభమయ్యే పక్షంలో గ్రీక్, టర్కీలు రావిలో ప్రవేశించి అటుపిమ్మట మిగతా దేశాలకు ఆ యుద్ధ జ్వాలలు వ్యాపించగలవని ఆయన హెచ్చరించారు.

సైప్రస్ రాజకీయ పరిస్థితి పరిష్కారానికి మార్గాన్ని మధ్యవర్తి అన్వేషిస్తుండగా శాంతి, భద్రతలను పరిరక్షించే నిమిత్తం అంతర్జాతీయ దళాన్ని పంపడానికి రానున్న కొద్దిరోజులలో కృషి చేయాలని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్

దక్షిణ వియత్నామ్‌లో కమ్యూనిస్టు గెరిల్లాలపై సైనికచర్య విస్తృతంచేయాలని అమెరికా నిర్ణయి చేయడంలో బ్రిటన్ సమర్థిస్తుందా అని ప్రశ్నించగా, ఆ దేశం పట్ల అమెరికా అనుసరించే విధానం పూర్తిగా పక్రమమైనదని హ్యూమ్ అన్నారు.

అస్సాంలో బంగారం గనుల్లున్న సూచన

లోక్ సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (యు ఎన్.ఐ)

అస్సామ్‌లోని మాపాలాండ్ సమీపంలో బంగారు ఖనిజంలోకూడిన శిలలు బయటపడినట్టు రాష్ట్ర భూగర్భ పరిశోధనాశాఖ డైరెక్టరు తెలిపినట్టు లోక్ సభలో గనులు, ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖల మంత్రి నేడు లోక్ సభలో వెల్లడించారు.

కేంద్ర మంత్రుల ఖర్చు తగ్గుదల

న్యూఢిల్లీ ఫిబ్రవరి 13 (యు ఎన్ ఐ)

నలభై ఏడు మంది మంత్రులు నేటు మంత్రులు డిప్యూటి మంత్రులు 1961-62 వ సంవత్సరం వేతనములు వ్యయం, ప్రయాణ భత్యము దైనిక అలవెన్సుల క్రింద 21,29 484 రూపాయలు తీసుకున్నారని 1962-63 వ సంవత్సరంలో 52 మంది మంత్రులు 21 61 002 రూపాయలు స్వీకరించారని పోలీసు వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఆర్ ఎం హజార్నవీస్ ఇవ్వాళ రాజ్యసభలో ప్రశ్నోత్తర కాలంలో శ్రీ భూపేశ్ గుప్తకు సమాధానం చెప్పారు.

ప్రస్తుతం పనులు చేసే ఇరవైమంది మంత్రులకు యిచ్చే అదనపు అలవెన్సుల మొత్తమును పై వివరములలో చేర్చలేదు

1962-63వ సంవత్సరంలో కేంద్ర మంత్రుల వేతనములు ప్రయాణ భత్యములు మొదలైన వాటి క్రింద చెల్లించిన సొమ్మును వివరాల పట్టికను కేంద్ర మంత్రి రాజ్యసభకు సమర్పించారు, ఈ పట్టిక ప్రకారం శ్రీ జగ్‌జీవన్ రాం 46 171 రూపాయలు శ్రీ కె డి మాలవియ 37 919 రూపాయలు, శ్రీ సి సుబ్రహ్మణ్యం 34 వేల రూపాయల పైచిలుకు శ్రీ పాటిల్ 33 418 రూపాయలు శ్రీ ఎస్ కె పాటిల్ 30,769 రూపాయలు శ్రీ మొరార్జీ దేశాయి 29 883 రూపాయలు ప్రయాణపు భత్యం దైనిక అలవెన్సుల క్రింద చెల్లించారని తెలుస్తోంది

ప్రధాని నెహ్రూ ప్రయాణ ఖర్చులు దైనిక అలవెన్సుల క్రింద 9,864 రూపాయలు నెలకు 2 250 లు వేతనం క్రింద చెల్లించారని తెలుస్తోంది ముఖ్య మంత్రి వేతనం, అలవెన్సులలో 2 700 రూపాయలు తగ్గించారు, శ్రీ నెహ్రూ ఐ ఎ ఎఫ్. విమానాలలో చేసిన పర్యటనల వ్యయం పై మొత్తంలో చేర్చలేదు అన్ని అధికారి పర్యటనలలోను పై విమానాలలో ఉచితంగా ప్రయాణం చేయటానికి ఆయన హక్కును కలిగి ఉన్నారు

శ్రీ సత్య నారాయణ సిన్హా జాతీయ అర్థయిక పరిస్థితి ప్రకటించిన కాలం నుండి 1962 వ సంవత్సరం డిసెంబరు మాసం నుంచి వేతనంలో 40 శాతం తగ్గించుకొని ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు.

శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్, శ్రీ భూపేంద్ర మిశ్రా తమ వేతనాలలో నూటికి 10 రూపాయలు వంతున జాతీయ రక్షణ నిధికి విరాళంగా యిస్తున్నారు శ్రీ జగన్నాథరావు నెలకు 175 రూపాయల — వంతున 1962 వ సంవత్సరం అక్టోబరు మాసం నుండి 1963 వ సంవత్సరం ఫిబ్రవరి నెల వరకు జాతీయ రక్షణ నిధికి సమర్పించారు

శ్రీమతి లక్ష్మీపత్ భారత దేశంలో పర్యటించినప్పుడు దర్శనాలలో దైనిక అలవెన్సులు గానీ, యితర ఖర్చులు గానీ కోరలేదు, శ్రీ దినేశ్ సింగ్ పూర్తి అలవెన్సులను కోరకుండా ప్రయాణం క్రింద వెచ్చించిన సొమ్మును మాత్రమే స్వీకరించారు.

చల్లేశ్వరంలో శివరాత్రి ఉత్సవాలు

చల్లేశ్వరం, ఫిబ్రవరి 14

శ్రీ గౌరీశంకర చల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 10వ తేదీ నుండి 18వ తేదీవరకు మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగినవి ఈ సందర్భంలో స్వామివారికి పూజాదికాలుతోపాటు హరికథా కాలక్షేపాలుజరిగాయి

టాంగనీకాలో బ్రిటిష్ సేనలస్థానే ఆఫ్రికా బలాల ఏర్పాటు

విదేశాంగ మంత్రుల స్థాయి సమావేశంలో అంగీకారం

దారుస్సలామ్ ఫిబ్రవరి 14 (ఎ ఎఫ్. పి)

టాంగనీకాలో బ్రిటిష్ సేనల స్థానే ఆఫ్రికా రాజ్యాల దళాలను ఏర్పాటు చేయాలని ఆఫ్రికా రాజ్యాల సమైక్య శాసనసభ విధానసంస్థ మంత్రులస్థాయి అత్యవసర సమావేశం గతరాత్రి అంగీకరించింది.

సైనికులను సంపడానికి సుముఖంగా ఉన్న ఆఫ్రికా రాజ్యాలకు టాంగనీకాకు మధ్య ఒప్పందం కుదిరినట్టు కూడా విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

టాంగనీకాకు మూడు సైనిక దళాలను, ఒక నౌకా దళాన్ని పంపాలనీ ఏ రాజ్యాలనుండి సేనలు రప్పించుకోవాలనీ ఈ సేనలు టాంగనీకాలో ఆరునెలల మాత్రమే ఉండాలనీ అయితే టాంగనీకా ప్రభుత్వం ఈ కాలపరిమితి పొడిగించవచ్చనీ, ఈ సేనలు అన్నీ టాంగనీకా ప్రభుత్వ అజమాయిషీలోనే ఉండాలనీ పరతులు విధిస్తూ ఈ అత్యవసర సమావేశం తీర్మానించింది

ఆ టాంగనీకా సేనలకు శిక్షణనివ్వడానికి ఆరునెలలు సరిపోయిందని ఈ సమావేశం అభిప్రాయపడింది.

దానికయే వ్యయం, కార్యక్రమాల వివరాలను సేనలను పంపే రాజ్యాలూ టాంగనీకా పరిష్కరించుకుంటాయి

ఈ ఒప్పందం కుదరడంవల్ల టాంగనీకా అధ్యక్షుడు నైరేరికి విజయం చేకూరినట్టేనని పరిశీలకులు భావిస్తున్నారు.

రష్యాకు యంత్రసామగ్రి అమ్మకంపై బ్రిటిష్ కంపెనీల చర్చలు

లండన్, ఫిబ్రవరి 14 (రాయిటర్)

ఎలక్ట్రిక్ పాలు విలువరిచే ఫ్యాక్టరీ సామగ్రిని పోలియెట్ యూనియన్‌కు విక్రయించే విషయమైనబ్రిటిష్ ఇంజనీరింగ్ కంపెనీలు తీవ్రంగా చర్చలు సాగిస్తున్నట్టు నేడు ప్రకటించారు

పురోగతి దశలో రష్యన్లతో చర్చలు కొనసాగుతున్నవనీ సొమ్ము చెల్లించడానికి 15 ఎళ్ళ గడువులో కూడిన దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోగలరనీ లండన్ పారిశ్రామిక వర్గాలవారుఅంటున్నారు

కమ్యూనిస్టు దేశాలతో అరువు పద్ధతిపై వాణిజ్య ఒప్పందాల విషయంలో అమెరికా సూచించిన గడువుకంటే ఇది ఎక్కువ క్యూబాకు బ్రిటిష్ బస్సులను ఎగుమతి చేసేందుకు అమెరికాకు ఇదివరకే ఆగ్రహం కలిగింది.

1964లో రష్యాకు రు. 49కోట్ల మేరకు ఇండియా ఎగుమతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (యు ఎన్.ఐ)

1963లో రష్యామండి మనం దిగుమతి చేసుకొన్న వస్తువుల విలువ 58కోట్ల 16లక్షల రూపాయలని విదేశ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు లోక్ సభలో ప్రకటించారు

విద్యుచ్ఛక్తి యంత్రాలు, నిర్మాణాలకు ఉపయోగించే యంత్రాలు భూగర్భ జరిపేరోధనా పరికరాలు, డ్రిల్లింగ్ యంత్రాలు, యంత్ర పరికరాలు రష్యా నుండి మనం దిగుమతి చేసుకొన్న వాటిలో ప్రధానమైనవిగా ఆయన పేర్కొన్నారు

ఆదే సంవత్సర కాలంలో మన రష్యాకు ఎగుమతి చేసిన పరుకుల విలువ 48కోట్ల 57లక్షల రూపాయలని ఆయన వివరించారు.

మద్యనిషేధంపట్ల వాస్తవిక దృక్పథం

మహారాష్ట్ర శాసనసభలో ప్రసంగిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిత్ సూచన

బొంబాయి ఫిబ్రవరి 13 (పి టి. ఐ)

రాజ్యాంగంలో నిర్ధారితమైన మద్యనిషేధ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నదని మహారాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిత్ అన్నారు.

అయితే గత 14 సంవత్సరాలుగా మద్య నిషేధాన్ని అమలు జరపడంవల్ల చేకూరిన అనుభవం దృష్ట్యా ఆ సమస్య ప్రస్తుత రూపంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాద కరంగా ప్రభుత్వం గుర్తించినదనీ ఆ వాస్తవిక దృక్పథంతో దానిని అమలు జరిపిన పక్షంలో అధ్వానస్థితి కలగకపోగా మేలు మాత్రం సంభవిస్తుందని ఆమె అన్నారు

విషతుల్యమైన దొంగసారాయి తయారీని నిరోధించడం ద్వారా సులభమైన ఆర్జనమార్గాన్ని కాపాడాలను ఉల్లంఘించే వారికి కఠిన చట్ట ఉద్దేశం ఎన్నటికీ కాదని ఆమె అన్నారు.

దక్షిణ వియత్నామ్‌కు గత ఏడాది 3 వేల టన్నుల ఉక్కు ఎగుమతి

లోక్ సభలో శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (యు ఎన్ ఐ)

ఇండియా గత నెల 31 వ తేదీవరకు దక్షిణ వియత్నామ్‌కు 3 వేల టన్నుల ఉక్కు ఎగుమతి చేసినదని నేడు లోక్ సభలో ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖల మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం శ్రీ యశ్‌పాల్ సింగ్‌కు తెలియచేసారు

ఈ ఉక్కు భిలాయ్ దుర్గాపూర్ కర్మాగారాలలో ఉత్పత్తి అయినది.

దక్షిణ వియత్నామ్‌కు ఈ సంవత్సరం సుమారు 5 వేల టన్నుల ఉక్కు ఎగుమతికి ఆర్డర్లు రాగలవని భావిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

దేశంలో మిగులుగా ఉన్న ఉక్కు వస్తువులను మాత్రమే ఎగుమతి చేసేట్టు ఆయన పేర్కొన్నారు.

ఈనెల 22న నగరంలో ధాన్యం వర్తకుల మహాసభ

హైదరాబాద్, ఫిబ్రవరి 14

ఆంధ్రప్రదేశ్ ధాన్యం, విత్తనాల వర్తకుల సంఘ ఆధ్వర్యాన ఉస్మాన్ గంజ్‌లో ఈనెల 22వ తేదీన తగ్గిన 10 గంటలకు జరిగే రాష్ట్ర ధాన్యం వర్తకుల మహాసభకు అఖిల భారత ధాన్యం వర్తక సంఘాల సమాఖ్యాధ్యక్షులు శ్రీ యం. హెచ్ హాత్ (ఢిల్లీ) అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సభను ప్రారంభిస్తారు.

అఖిలభారత ధాన్యం వర్తకుల సంఘాల సమాఖ్య కార్యవర్గ సమావేశంకూడా ఈ నెల 21వ జరుగుతుంది. సమాఖ్య కార్యవర్గంలో సభ్యులుగా ఉన్న ఆంధ్రప్రదేశ్, బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్ మధ్యప్రదేశ్ మద్రాసు కేరళ మొదలైన ప్రాంతాల ప్రతినిధులుకూడా 22వ తేదీన జరిగే సభలో పాల్గొంటారని రాష్ట్ర ధాన్యం వర్తకుల మహాసభ ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ గుప్త తెలియ చేస్తున్నారు.

పాపయ్యపల్లిలో గ్రామీణ వృత్తుల శిక్షణ శిబిరం

కమలాపురం ఫిబ్రవరి 14

హుజూరాబాద్ వ తాలూకా సమితిలోని పాపయ్యపల్లిలో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీవరకు జరిగిన గ్రామీణ వృత్తుల శిక్షణశిబిరానికి ఆర్. డి వో. శ్రీ నరసింహారావు ప్రారంభోత్సవం చేసారు స్థానికయువజన సంఘ ఈ శిబిరాన్ని నిర్వహించింది శిబిరంలోనాసాగిన మూడు రోజులలో అన్ని రంగాలలో యువకులకు శిక్షణఇచ్చారు.

శిబిరం ముగిసే పులోజున జరిగినసభలో ఆర్ డి వో శ్రీ నరసింహారావు శిబిరంలో శిక్షణపొందిన యువకులకు బహుమతి ప్రదానంచేసారు

దీనికి ముందు స్థానిక యువజనసంఘ కార్యదర్శి శ్రీ పి. జనార్దనరెడ్డి శిబిరంలో జరిగిన కార్యకలాపాలను వివరించి ఈ సందర్భంలో సహకరించిన అధికారులకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం సాంస్కృతిక ప్రదర్శనాలు జరిగాయి.

విశాఖ జిల్లాలో 2వేల మందికిపైగా గ్రామాధికార్ల సమ్మె

విశాఖపట్నం ఫిబ్రవరి 14 (పి టి ఐ)

విశాఖపట్నం జిల్లాలోని 870కి మంది గ్రామాధికారులు (విజ్ఞాదిత్ సహా) లో 2172మంది తమ దస్త్రాలను తహసీల్దార్లకు అప్పగించేసారు విజయనగరం తాలూకాలో దస్త్రాలను పంచేసిన వేసిన గ్రామాధికారులలో ఆరుగురు దుర్మార్గం తెలుపుతూ తిరిగి ఉద్యోగాలలో ప్రవేశించారు

నర్సీపట్నం పాడేరు తదితర తాలూకాలలోని గ్రామాధికారులు దస్త్రాలను అప్పగించే కార్యక్రమంలో పాల్గొనలేదు.

చిన్నకార్ల ఉత్పత్తి హెచ్చింపుపై ప్రభుత్వం పరిశీలన

లోక్ సభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (యు ఎన్.ఐ.)

దేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 50 వేల చిన్నకార్లు ఉత్పత్తిఅయ్యే విధంగా ఉత్పత్తిని అభివృద్ధిపరచడానికి అవసరమైన చర్యలగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభలో చెప్పారు.

పీపుల్స్ కారును ఉత్పత్తిచేసే సంకల్పాన్ని ప్రభుత్వం విరమించనదా అని అని శ్రీ కపూర్ సింగ్ అనుబంధ ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం జవాబు చెబుతూ, ఇంకా ఇలా అన్నారు.

పీపుల్స్ కారు అనే మాటకు ఒక నిర్దిష్టమైన అర్థం లేదు ప్రతి సంవత్సరం 50 వేలు లేదా అంతకుపైగా చిన్నకార్లు ఉత్పత్తి జరిగినప్పుడు మాత్రమే కార్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదని ఆయన చెప్పారు

ప్రభుత్వ రంగంలో మోటారుకార్లను ఉత్పత్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని వ్యతిరేకిస్తూ "అంత మొందించారని" శ్రీ పాటిల్ ని మాతుర్ పేర్కొనగా మంత్రి ఖండించారు

చిన్నకార్లను ఉత్పత్తి చేయడానికి ఫ్రాన్స్‌కు చెందిన రెనాల్డ్ కంపెనీ చేసిన ప్రతిపాదనను, ఒక వ్యాపార సంస్థకు అనుగ్రహం ప్రదానం చేసే నిమిత్తం ప్రభుత్వం నిరాకరించి దన్ను అరోపణను కూడా మంత్రి ఖండించారు.

మేరిన్ స్టెల్లాకాలేజి వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 14

స్థానిక మేరిస్ స్టెల్లాకాలేజి వార్షికోత్సవం ఈ నెల 7 వ కేంద్ర నీటివనరులు, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు అధ్యక్షతన జరిగింది సభ ప్రారంభంలో సుపీరియర్ మదర్ అతిథులకు స్వాగతంచెప్పి నివేదికలను సమర్పించిన ప్రగతిని వివరించారు

వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు డాక్టర్ కొమ్మారాజు అచ్చమాంబ బహుమతి ప్రదానం చేసారు.

ఈ నెల 23న ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (పి టి ఐ)

రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఆహార శాఖా మంత్రుల సమావేశం యీ నెల 23వ తేదీన యిక్కడ జరుగుతుందని తెలుస్తోంది.

ముఖ్యంగా బియ్యంవంటి ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి వీరు చర్చించవచ్చు

కేంద్ర ఆహారశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఏర్పాటుచేసిన యీ సమావేశంలో ఒకవిధమైన ధరల విధానాన్ని రూపొందించవచ్చునని భావిస్తున్నారు

పెరిగిపోతున్న బియ్యపుధరను అదుపులో పెట్టడానికి మరికొన్ని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం మాచించిన పథకాన్ని యీ సమావేశంలో పరిశీలిస్తారు.

అట్లాస్ రాకెట్‌కు నిప్పుఅంటుకొని ప్రేలుడు ప్రమాదం

కాప్ కెనెడీ, (న్యూ మెక్సికో) ఫిబ్రవరి 14 (రాయిటర్)

ఇక్కడికి సమీపంలోనే ఉన్న అమెరికా సైనిక బల స్థావరంలో అట్లాస్ రాకెట్‌కు నిప్పు అంటుకొని ప్రేలుడు సంభవించింది. ఒక్కరుమాత్రమే గాయపడ్డట్టు తొలివార్తలు తెలుపుతున్నాయి

ఈ రాకెట్ మ భూగర్భంలోని అయుధాగారంలో ఉంచారు అయితే రాకెట్‌కు అణ్వస్త్రాన్ని అమర్చలేదు పరిశోధనలలో నిమగ్నమై పదార్థాలకుకూడా నిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగాయి అగ్నిమాపకదళాలు మంటలను అదుపులోకి తొలివార్తలు పేర్కొంటున్నాయి.

అస్సాంలో బంగారం గనులున్న సూచన

లోక్ సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 14 (యు ఎన్.ఐ)

అస్సామ్‌లోని మాపాలాండ్ సమీపంలో బంగారు ఖనిజంలోకూడిన శిలలు బయటపడినట్టు రాష్ట్ర భూగర్భ పరిశోధనాశాఖ డైరెక్టరు తెలిపినట్టు లోక్ సభలో గనులు, ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖల మంత్రి నేడు లోక్ సభలో వెల్లడించారు.

వాణిజ్య భూమి

నగర స్టాక్‌మార్కెట్‌లో అల్వీస్ మెటల్స్ షేర్లలోనే వ్యాపారం

హైదరాబాద్ ఫిబ్రవరి 14 (పి.టి.ఐ)

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో ఒక్క అల్వీస్ మెటల్ షేర్లలోనే వ్యాపారం జరిగింది. వేరాలలో ధరలు మారికా ముగి పుధరమాత్రం క్రిందటి ముగింపుధరవద్దనే ఉంది.

నేటి ముగింపు ధరలు

అర్థికవరి:-అజమ్‌జాహీ 68.00, డి ఆర్. 79-00, ఎమ్ ఎస్ కె 1-62 పిర్ పిల్ 10-25. ఉస్మాన్ షాహి 46-00, మార్యలక్ష్మి 2-50, సిర్పూర్ పేపర్ 12—69. కెమికల్ ఫార్మస్యూటికల్ 23-00, హైదరాబాదు కెమికల్ అండ్ పెర్టిలైజర్స్ 9-00; బయోకెమికల్ అండ్ సింథటిక్స్ 4-06, నిజామ్ సుగర్ 58-00 సింగరేణి 9-75, వజీర్ సుల్తాన్ 84-25 తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-69. హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 4-50 హైదరాబాదు ఆస్ బెస్టాస్ సిమెంట్ 28-00, హైదరాబాదు పాటరీస్ 12-00, వరియస్ సిమెంట్స్ 100-00, ఇండియన్ డెటోనేటర్స్ 50-00, ఆటోఫిన్ 50-00, అల్వీస్ మెటల్స్ 12-00. హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 31-00, మోపెడ్స్ ఇండియా 2-50.

ప్రిఫరెన్స్‌షేర్లు:- నిజామ్‌సుగర్ 5 శాతం 10-00. నిజామ్ సుగర్ 5 4 శాతం. 15-05, సిర్పూర్ పేపర్ 6 శాతం 82-50, వీర్ పిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 95-00, ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 240-00, ఎస్.ఎస్. రైల్వే 6 శాతం.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:— ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 1/2 శాతం (1974) 99.31, 4 1/4 శాతం (1970 98-12, 4 1/4 శాతం (1972) 97-75 4 శాతం (1967) 97.00, 4 శాతం (1968) 97-00, 4 శాతం (1969) 97-00, 4 శాతం (1971) 93-50.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, 4 శాతం (1968) 97-00. విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4శాతం (1970) 92-00

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపుధరలు:

టాటా ఆర్థికవరి 146-00. ఇండియన్ బరన్ 25-00, బొంబాయి పైపింగ్ 62-50, సెంట్రల్ ఇండియా 97-00, సెంచరీ 691-50, ఇండియా యునైటెడ్ ఆర్థికవరి 21-76. ఇండియా యునైటెడ్‌పిఫర్డ్ 2-52, కోహినూర్ 337-00, సాండర్సు 775-00 స్వదేశీ 248-00, ఆసోసియేటెడ్ సిమెంట్ కంపెని 146—50, బేహూరీ సుగర్ 138-00, బొంబాయి బర్మా (పాతది) 61-00, బొంబాయి పెట్రోల్ 2-72, ఇండియన్ కాపర్ 3-56, వేస్టల్ రేయాన్స్ 421 00, హిందీ మోటార్స్ 18-88 ప్రిమియర్ ఆటోమొబైల్స్ 100-00 ప్రిమియర్ కన్‌స్ట్రక్షన్ 169-00 సిండియా 15—04, టాటా కెమికల్ 18-43, టాటాలోకో మొటివ్స్ 292-00, వోల్టాస్ 272-00, ముకుంద్ ఐరన్ 17-82 టాటా స్ 208—75 టాటామిల్స్ 57—70, ఒరిస్సా సిమెంట్స్ 13-88. శివరామ్ పూర్ 20-00 టాటాఆయిల్స్ 66 00 వాల్ చంద్ నగర్ 155-50, విమ్‌కో 268-50.

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజి

నేటి ముగింపు ధరలు

బాయిదాజాబితా :—

దక్కన్ సుగర్స్ 11-00, బ్లూమౌంటెన్స్ 2—40 కొచ్చిన్ మలబార్స్ 6-41, కళ్యాణ్ డేలెఫ్ కాఫీ 20—00. కొత్తకోటా వ్యాలీ 4-20. పెరియార్ మలై 8—50. లక్ష్మి 182-00. మదుర 85-85. సౌత్ ఇండియా విస్కోస్ 140-50, తిరువాన్కూరు రేయాన్స్ 55-65. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-97, ఆశోక్ లీల్యాండ్స్ 7-25 బాల్మియాసిమెంట్స్ 12 60. ఇండియా సిమెంట్స్ 5—70, పెట్రూరు కెమికల్స్ 18—05

వగదుజాబితా:— సెక్యూరిటీలు:— భారత ప్రభుత్వరుణాలు: 4 1/2శాతం (1985) 100-10, 4 1/2 శాతం (1986) 100-00, మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970) 98-72 4 1/4 శాతం (1972) 93—00, 4 1/2 శాతం (1974) 99—10.

బ్యాంకులు :— ఇండియన్ బ్యాంకు 157-0 , ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు 143-00 పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-25

మగర్స్:— ఆంధ్ర 17-86, కాపేరి 105-00, ఇ.ఐ;డి. 37-50, కె.పి.పి. 22-85, మైసూరు 44—65.

